ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. H. 300

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111383
19-8-67

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్ 249 సెం.మీ. వరకు	సెం.మీ. 1కి	3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ..		2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (సర్ చార్జి అదనం)	సెం.మీ.	4-00

వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పేపరు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 7 : సంచిక 311 * సికిందరాబాద్ 19-8-1967 శనివారం * 6 పేజీలు : 10 పైసలు

వాణిజ్య, పారిశ్రామికరంగాలలో గుత్తపోకడల నిరోధానికి కమిషన్

జపాన్ నాయకులతో మొరార్జీదేశాయి చర్చలు ఫలప్రదం

ఉభయదేశాల అధికారుల ప్రకటన

టోక్యో, ఆగస్టు 18 (పిటిఐ)

భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి జపాన్ ఆర్థిక శాఖ మంత్రి మిటి యోనితో ఒక గంటసేపు మాట్లాడడంలో జపాన్ నాయకులతో మొదటిదఫా చర్చలను నేడు ముగించారు

జపాన్ సుదూరోత్తర భాగంలోని హోక్కాయిడు ద్వీపంలో వారాంతం విశ్రాంతికై శ్రీ మొరార్జీ రేపు ఉదయం బయలుదేరుతారు.

శ్రీ దేశాయి సోమవారంనాడు మితి యోను తిరిగి కలుసుకోవడంతో ఆయన రెండవ దఫా చర్చలు ప్రారంభ మవుతాయి

శ్రీ దేశాయి మంగళవారం ఉదయం ప్రధాని ఇసామాసాతోను విదేశాంగ శాఖమంత్రి మికీతోను సంయుక్తంగా చర్చలు జరుపుతారు. ఆతరువాతఆయన స్వదేశానికి బయలుదేరుతారు.

ఇంతవరకు జరిగినచర్చలు "అత్యంత ఫలప్రదంగా" ఉన్నాయని ఇండియా జపాన్ రెండుదేశాల అధికారులు చెప్పారు.

చర్చలు జయప్రదమైనాయనితాము భావిస్తున్నామని జపాన్ అధికారులు చెప్పారు,

భారతదేశానికి ఆర్థికసహాయం చేయడం గురించి జపాన్ ఆర్థికశాఖ మంత్రి మిటాటాతో చర్చించడంతో పాటు, ఇండియా, జపాన్ ఆర్థికాభివృద్ధి అధ్యయనసమితి నిండుసందర్భంగా జరిగిన సమావేశంలోకూడా శ్రీ మొరార్జీ పాల్గొన్నారు.

నేటిరాత్రి భారత-జపాన్ సంస్థ శ్రీ మొరార్జి గౌరవార్థం విందుచేస్తున్నది. భారతదేశంతోనే ప్రధానంగా వ్యాపారంచేస్తున్న జపాన్ వ్యాపారుల సంస్థఇది.

రాజ్యసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి. టి. ఐ.)

గుత్తయాజమాన్య వాణిజ్య పోకడల నిరోధానికి కమిషన్‌ను నెలకొల్పడానికై బిల్లును రాజ్యసభలో నేడు పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ ప్రవేశపెట్టారు

ప్రజా శ్రేయస్సుకు హానికరమైన రీతిలో సంపద కేంద్రీకరణకు ఆర్థిక వ్యవస్థ దారితీయకుండా నిరోధించడం ఈ కమిషన్ ఏర్పాటులోగల ఆశయమని బిల్లు లక్ష్యాలలో పేర్కొనడం జరిగింది. గుత్త సంస్థలపై అదుపు గుత్తయాజమాన్య వాణిజ్య పోకడల వ్యాప్తి నిషేధించడానికి ఈ బిల్లు వీలు కల్పిస్తుంది

ఒకవ్యక్తి లేక బృందం యాజమాన్య లో ఒకటికన్నా హెచ్చు సంస్థలుండి, వాటిమొత్తం ఆస్తి 20కోట్లు లేక అంతకు మించినప్పుడు, అట్టిసంస్థలను అదుపులో ఉంచడానికి ఈ బిల్లులోని నిబంధనలు వీలుకల్పిస్తాయి.

నవంబర్ 20న ప్రారంభమయ్యే రాజ్యసభ శీతాకాల సమావేశంలో ఈ బిల్లుపై చర్చ జరుగుతుంది.

గుత్తవాణిజ్య పోకడలను నిరోధించే విషయంలో ఆదేశాలు జారీ చేయడానికి కమిషన్‌కు అధికారం ఉంటుంది. గుత్తయాజమాన్యం. ఆర్థికసంపద కేంద్రీకరణ విషయంలో కమిషన్-సలహా సంఘంగా పనిచేస్తుంది. తుదినిర్ణయాధికారం సభ్యత్వానికే ఉంటుంది.

బిల్లులోని అంశాలలోముఖ్యమైనవి, సంస్థల విస్తరణ, విలీనం, కోటి రూపాయలు అంతకుపైబడి 20 కోట్లలోపు గాను ఆస్తులుకల కంపెనీల డైరెక్టర్ల నియామకం వ్యవహారాలను క్రమబద్ధం చేయడానికి నిబంధనలు వీలుకల్పిస్తున్నాయి.

20 కోట్ల రూపాయలకు పైబడిన ఆస్తులుకల సంస్థలు కొత్త సంస్థలు నెలకొల్పడంపై అదుపుదలను బిల్లువీలు కల్పిస్తున్నది.

ప్రజాశ్రేయస్సుకు భంగకరంగాపరిణమించగల వాణిజ్యపోకడలను నిషేధించడానికి, అదుపులో పెట్టడానికిబిల్లువీలు కల్పిస్తుంది.

బిల్లును ప్రతిపాదించడానికై సభ అనుమతిని శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ కోరినప్పుడు సభ్యులు హర్ష ధ్వానాలు చేశారు.

ఈ బిల్లు అమలులోకి వచ్చినప్పుడు ఏర్పాటయ్యే కమిషన్‌ను ఒక అధ్యక్షుడు, ఇద్దరికి తక్కువ కాకుండా ఎనిమిది మందికి మించకుండా సభ్యులు ఉంటారు వారిని కేంద్రప్రభుత్వం నియమిస్తుంది. కమిషన్ అధ్యక్షుడుగా ఉండే వ్యక్తి సుప్రీంకోర్టు లేక హైకోర్టున్యాయమూర్తి పదవికి తగిన అర్హతలు కలిగి ఉండాలి సభ్యులు "సమర్థత, నిజాయతీ, నేరు ప్రతిష్టలు" ఆర్థిక, న్యాయ వాణిజ్య వ్యవహారాలలో. తగినంతగా పరిజ్ఞానం, అనుభవం కలిగిఉండాలి.

కమిషన్ సిబ్బందిలో భాగంగా దర్యాప్తులు నిర్వహించే డైరెక్టర్ నియామకానికి కావల్సిన వీలు కల్పిస్తుంది.

వాణిజ్యంలో గుత్తపోకడలకు సంబంధించిన దౌత్యకలాపాల విషయమై, వాణిజ్య గుత్త పోకడలకు సంబంధించిన కార్యకలాపాల విషయమై వాణిజ్య వాడకందారుల సంఘాల నుండి యేకంగా వచ్చినగురు లేక అంతకు ఎక్కువమంది వాడకందారుల నుండి అందినఫిర్యాదులను పురస్కరించుకొని కమిషన్ దర్యాప్తు జరుపవలసిఉంటుంది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల అభ్యర్థన లేక, రిజిస్ట్రార్ లేక డైరెక్టర్‌ల అభ్యర్థనపై కూడా కమిషన్ దర్యాప్తుజరుపవలసి ది. ఏసంస్థ గుత్త వాణిజ్యవిధానం గురించి అయినా కేంద్రప్రభుత్వంకోరితే కమిషన్ దర్యాప్తు జరుపవలసిఉంటుంది

సంజీవరెడ్డితో నేడే తిరుగుబాటు కాంగ్రెస్ నాయకుల చర్చలు

కర్నూలు ఆగస్టు 18

రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను పరిశీలించడానికై ప్రస్తుతం వివిధజిల్లాలలో పర్యటిస్తున్న రాష్ట్ర తిరుగుబాటు కాంగ్రెస్ నాయకులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ అంబప్పారావు, శ్రీ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రభృతులు లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డిని రేపు అనంతపురంలో ఆయన నివాసగృహంలో కలుసుకొంటారు.

ఈ సాయంత్రం నిన్న ఇక్కడికి వచ్చారు. రేపు బళ్లారికి వెళ్లవలసి ఉండి కొట్టుకొనిలో రాత్రి గడిపారు. ఆత్మకూరు, పట్టణాలను సందర్శించిన తరువాత వారు గిద్దలూరు మీదుగా అనంతపురం బయలు దేరారు.

వారు నిన్న హైదరాబాదు నుండి బయలు దేరడానికి ముందు వారిలో ఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్‌లోని అధికారవర్గం తమపట్ల ప్రయోజనకరంగా అధికారాన్ని దుర్వినియోగ పరుస్తున్న సంఘటనల గురించి తాము దర్యాప్తు జరుపబోతున్నామని చెప్పారు.

రాజ్యసభ సమావేశం నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి.టి.ఐ)

రాజ్యసభ సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడినది.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌కు శుక్రవారంనాడు దేవంపేట విమానాశ్రయం వద్ద రాష్ట్ర గవర్నర్ శ్రీ భానుప్రకాశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, నగర మేయర్ ప్రభృతులు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం

నగరవిమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 18

రెండవ రాజధాని హైదరాబాద్ నగర లో మూడు వారాలపాటు ఉండటానికై రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేటి ఉదయం ఢిల్లీ నుండి ఇక్కడకు వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా రాష్ట్రపతి వెంటవచ్చారు.

వైమానికదళ ప్రత్యేక విమానం రాజహంస సరిగ్గా 10-55కు విమానాశ్రయం చేరినది. తెల్లని ఖద్దరుపేర్వాటీ పైజామా గాంధీ టోపీ ధరించిన డాక్టరు జాకీర్ హుస్సేన్ ముందుగా విమానం నుండి బయటకువచ్చారు. ఎర్ర గులాబీలదండతో గవర్నర్ శ్రీ పట్టం భానుప్రకాశ్ ఆయనకు స్వాగతం చెప్పారు అనంతరం వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి రాష్ట్రపతికి పూలమాల వేశారు. శ్రీమతి రాఘవమ్మా బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి పొన్నమ్మా భానుప్రకాశ్ పూలగుత్తులను బహూకరించారు.

నగర మేయర్ మీర్ అక్బర్ అలీ నఖ్రీ బిల్లీ పూలదండ వేసారు. తరువాత నిజామ్ నవాబ్ మీర్ బరకత్ అలీ ఖాన్‌ను రాష్ట్రపతికి పరిచయంచేసారు. తనకు స్వాగతంఇవ్వడానికై విమానాశ్రయానికి వచ్చినందుకు నిజామ్ నవాబును రాష్ట్రపతి అభినందించారు. అనంతరం నిజామ్‌నవాబు రాష్ట్రపతివద్ద సెలవు తీసుకున్నారు.

ముఖ్యమంత్రి పెంటరాగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ విమానాశ్రయంలో ఏర్పాటుచేసిన షామియానాలోకి వెళ్ళి తనకు స్వాగతం చెప్పడానికివచ్చిన నగర ప్రముఖులను కలుసుకున్నారు.

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్య, డిప్యూటీస్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు, ప్రణాళికా మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ వెంచరామానాయుడు, పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోటరామస్వామి సహకార మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి, ఆరోగ్య మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, పశుసంవర్ధక మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి ప్రభృతులు విమానాశ్రయానికి వచ్చారు.

సైనిక ఉన్నతాధికారులు, [illegible] ఉన్నతాధికారులు, కాంగ్రెస్ ప్రముఖులు తూర్పు [illegible] విమానాశ్రయానికి వచ్చారు.

ఈనెల 20వ తేదీన నగర కార్పొరేషన్ రాష్ట్రపతికి పౌరసన్మానం చేస్తుంది.

రిజర్వుబ్యాంకు సిబ్బందికి తాత్కాలిక సహాయం

బొంబాయి, ఆగస్టు 18

రిజర్వుబ్యాంకు సిబ్బందికి సంస్థకు ఏర్పడిన వివాదంపై పరిశీలన జరిపిన సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి తిరుగెలుతూ, సిబ్బందికి సెప్టెంబర్ 15వ తేదీన, లేక ఆలోగా తాత్కాలిక సహాయం చెల్లించాలని ఆదేశించారు.

సెప్టెంబర్ 15 వ తేదీనాటికి ఒక సంవత్సరం లేక అంతకుపైగా సర్వీసుకల వారికి 100 రూపాయలు, ఆరునెలల సర్వీసు కలవారికి 50 రూపాయలు లభిస్తాయి.

ఈ వ్యవహారంపై తుది అవార్డు సంవత్సరాంతంలోగా ప్రకటించవచ్చునని తెలుస్తుంది.

బి. ఐ. సి. ఉపాధ్యక్ష పదవికి ఎ. కె. రాయ్ రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు. ఎస్. ఐ)

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ ఉపాధ్యక్ష పదవికి మాజీ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ ఎ. కె. రాయ్ రాజీనామాచేశారు.

శ్రీ రాయ్ పదవిని చేపట్టడంపై రాజ్యసభలో ఇటీవల వ్యక్తమైన తీవ్ర విమర్శను పురస్కరించుకొని ఆయన ఆ చర్యకై కొన్నాళ్ళ క్రితం ఆలోచించటం జరుగుతున్నది. ఆయన రాజీనామా పారిశ్రామికాభివృద్ధి కంపెనీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ పరిశీలనలో ఉన్నది.

ఇండియాతో ఒప్పందం సవరణకు సిక్కిమ్ కోరలేదని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి. టి. ఐ.)

ఇండియా-సిక్కిమ్ ఒడంబడికను విరమించాలని సిక్కిమ్ మహారాజా భారత ప్రభుత్వాన్ని కోరలేదని విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీటి.ఎన్. కౌల్ నేడిక్కడ వెల్లడించారు.

శ్రీటి ఎన్. కౌల్ ఇటీవల అధికార హోదాలో సిక్కిమ్‌కు వెళ్ళివచ్చారు.

భారత ప్రభుత్వానికి రాజ్యాధికారం మధ్యవర్తిగల ఈఒప్పందం సవరించాలని కోరే అధికారం సిక్కిమ్ అసెంబ్లీకి లేదని మహారాజా స్పష్టంచేసినట్లుఆయన వేల్కొన్నారు.

సిక్కిమ్ దర్బార్‌కు చెందిన పాలక మండలిసభ్యులు ముగ్గురు గాంగ్‌టక్‌లో ఇటీవల ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, ఇండియా-సిక్కిమ్‌ల మధ్యగల ఒడంబడికను సవరించాలని కోరారు.

చైనా తమ దేశంలోకి చొచ్చుకు రావడానికి సన్నద్ధంగా ఉన్నదని సిక్కిమ్ ప్రభుత్వానికి కాని, ప్రజలకు కాని భీతికలిగిన మాట వాస్తవమే కాని, ఆ రాజ్యంలో అభివృద్ధి పథకాలు చురుకుగా సాగుతున్నాయనీఆయనఅన్నారు.

సిక్కిమ్ భూటానులు రెండు భారత దేశంపట్ల అత్యంత సన్నిహితమైన ప్రతిని కలిగిఉన్నాయనీ, వారు పొందుతున్న సహాయానికి కృతజ్ఞతా చిహ్నాలనీ ఆయన అన్నారు.

సిక్కిమ్ మహారాజా త్వరలోనే ఢిల్లీకి రానున్నట్టు ఆయన వేర్కొన్నారు.

ప్రణాళికా సంఘం సభ్యుల నియామకంపై త్వరలోనే నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు.ఎస్.ఐ)

చ్లాన్నింగ్‌కు ప్రస్తుత ఆర్థిక పరిస్థితి సంబంధించిన వివిధ సమస్యలపై ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఆర్ గాడ్గిల్‌కు ప్రణాళిక సంఘ సభ్యులు శ్రీ టి. వెంకటరామన్‌తోను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు చర్చల జరిపారు.

ఆ మె వారిద్దరితోనూ విడివిడిగా మాట్లాడారు. ఈ చర్చలు చాలా వివరంగా జరిగినట్టు తెలుస్తున్నది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని, ప్రధానంగా మధ్యాదాయ వర్గాల ఇబ్బందులను ఎలా తొలగించడం లేదా విడదీయడానికి ప్రణాళికా సంఘం సలహా తీసుకోవడానికి ప్రధాని ఆతురతగా ఉన్నట్టు తెలుస్తున్నది.

ప్రణాళికా సంఘం సభ్యులుగా నియమించవలసి ఉన్న ఇతరుల పేర్లపై ప్రధాని త్వరలోనే నిర్ణయంగైకొంటారని తెలుస్తున్నది ఉపాధ్యక్షుడు, శ్రీ వెంకటరామన్ కాక మరో ముగ్గురిని నియమించవలసిఉన్నది శ్రీ గాడ్గిల్ సెప్టెంబర్ 1వ తేదీన పదవీ స్వీకారం చేయడానికి ముందే ఈ నియామకాలు గురించిపూర్తి నిర్ణయం జరుగవచ్చునని భావిస్తున్నారు.

రాజీనామాకు మళ్ళీ చరణ్ సింగ్ యోచన: చివరకు విరమణ

లక్నో ఆగస్టు 18 (యు ఎస్.ఐ)

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని శ్రీ చరణ్ సింగ్ మళ్ళీ సంకల్పించారు. కాని తన సహచరుల ఒత్తిడి వల్ల ఆయోచనను నేటిరాత్రి మార్చుకున్నారు.

రాజీనామా చేయడంవల్ల రాష్ట్రంలో సంక్షోభపరిస్థితి ఏర్పడగలదని పరిశీలకవర్గ సమాచారులు నొక్కిచెప్పిన మీదట శ్రీ చరణ్ సింగ్ తన సంకల్పాన్ని విడనాడినట్టు చెబుతున్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ రామ్‌ప్రకాశ్ ప్రకటన పట్ల శ్రీ చరణ్ సింగ్ నేటి ఉదయం జరగాల్సిన కార్యక్రమం ఎమర్జెన్సీ సమావేశంలో తీవ్రంగా నిరసన తెలిపినట్టు విశ్వసనీయంగా తెలియ వచ్చినది.

తొలి వార్తలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలగాలన్న తన సంకల్పాన్ని మళ్ళీ తెలియచేస్తూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ సంయుక్త విధాయకదళ కార్యవర్గానికి తన రాజీనామా లేఖ వ్రాసారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ రామ్‌ప్రకాశ్ నిన్న మీరట్‌లో చేసినట్టు చెబుతున్న ప్రకటనను పురస్కరించుకొని శ్రీ చరణ్ సింగ్ తన రాజీనామా సంకల్పాన్ని పునఃపరిశీలించుకొన్నట్టు భావిస్తున్నారు.

ముఖ్యమంత్రి మంత్రివర్గంతో సంప్రదించకుండానే కొన్ని కమిటీలకు కొందరుమంత్రులను నామినేట్ చేసారని ఉప ముఖ్యమంత్రి అన్నట్టు చెబుతున్నారు.

నేటి ఉదయం జరగాల్సిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో శ్రీ చరణ్ సింగ్ రెండవసారి తన రాజీనామా లేఖను పంపినట్టు వెల్లడించారు.

ఉప ముఖ్యమంత్రి ప్రకటనపై సంయుక్త విధాయకదళ నలభైను అడ్డుకుంటూ సమన్వయ సమితి ముఖ్యమంత్రి తన రాజీనామాను వి. టి. ఎ. వారికిపంపినట్టు తెలియవస్తున్నది. శ్రీ చరణ్ సింగ్ తన రాజీనామా, ఉప ముఖ్యమంత్రి ప్రకటన వల్ల అధ్యాలరం ప్రసరించాయనీ, సమన్వయ సమితి సమావేశమై ముఖ్యమంత్రి లేఖను పరిశీలించినట్టు తెలుస్తున్నది. ఈ సమావేశానికి పోలైన సభ్యులలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఉన్నారు.

ఇది ఇలా ఉండగా సమస్యలో జాప్యం జరగాలని శ్రీ చరణ్ సింగ్‌కు విజ్ఞప్తి చేయడానికై వి. యస్. పి, యస్. యస్. పి. ఇండిపెండెంట్ శాసన సభ్యులు ముగ్గురు ప్రయత్నాలు ప్రారంభించారు.

చైనా అణ్వాస్త్ర క్షిపణి ప్రయోగావకాశాలకై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి. టి. ఐ.)

అణ్వస్త్రం అమర్చినక్షిపణినిహిందూమహా సముద్రంమీదకు చైనా ప్రయోగించడంవల్ల ఏర్పడే సైనిక రాజకీయ న్యాయశాస్త్ర సంబంధమైన పరిణామాలను పరిశీలించడం జరుగుతున్నదని విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు ప్రకటించారు.

మరికొద్ది రోజులలో ఈ సమస్యపై నిపుణుల పరిశీలన ముగిసిన పిమ్మట సైనికాధికారులసహిత చర్చ ఏమిటో తెల్పగలమని ఆయన అన్నారు.

ఆ క్షిపణి మన నగరపరిధిలో సుడి వెళ్ళి పడంతో మన సార్వభౌమ్య గౌరవానికి అతిక్రమించినట్టే భావించగలదని భారత ప్రభుత్వం భావిస్తున్నట్టు శ్రీ కౌల్ వేర్కొన్నారు.

భరణాల రద్దుకై రాజ్యాంగం సవరణకు అనధికార బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి. టి. ఐ)

మాజీ సంస్థానాధీశుల ప్రత్యేక "హక్కులకు భరణాలకు" ఎట్టి జాప్యం లేకుండా తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు శ్రీ చిత్తబాసు నేడురాజ్యసభలో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు

ఈ హక్కులు, భరణాలు, పోషణలు ఆధ్యయనంగా గల వ్యవస్థకు విరుద్ధమని బిల్లు లక్ష్యాలలో వివరించడం జరిగింది

అత్యవసర పరిస్థితి ప్రకటించిన ఆరు నెలలకు, దానిని మరి ఆరు నెలలు కొనసాగించాలని పార్లమెంటు ఉభయ సభలు తీర్మానించని పక్షంలో రద్దు కావాలని కూడా ఈ బిల్లు కోరుతున్నది.

మాజీ సంస్థానాధీశుల ఆస్తుల వివరాల వెల్లడికి చవాన్ నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

మాజీ సంస్థానాధీశుల వ్యక్తిగత ఆస్తుల విలువ కాని వివరాలుకాని వెల్లడించడానికి రాజ్యసభలో దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ నేడు నిరాకరించారు.

ఆ వివరాలు వెల్లడించడం సముచితం కాదని ప్రభుత్వం భావిస్తున్నట్టు ఆయన వేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుకు పంచాయతీరాజ్య పరిషత్తు తిరస్కృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

రాష్ట్ర పంచాయతీరాజ్య పరిషత్తు అధ్యయనం, కార్యవర్గ సభ్యుల పదవీకాలపరిమితిని మూడు సంవత్సరాలు నుండి ఒక సంవత్సరానికితగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 14వ తేదీన జారీచేసిన ఉత్తర్వును పరిషత్తు తిరస్కరించినదని విశ్వసనీయంగా తెలియవచ్చినది.

కార్యవర్గ సభ్యులు, ఎన్నికలో వాడి సభ్యుల పదవీకాల పరిమితిలో ఏమైనా మార్పులు చేయడానికై ఈ పరిషత్తు నియమావళి ప్రకారంగాని, ఉపనియమావళి ప్రకారంగాని ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదని పరిషత్తు వర్గాలవారు చెబుతున్నారు.

పరిషత్తు అధ్యక్షుడు పెట్టుకొన్న రిట్ పిటిషన్ హైకోర్టు పరిశీలనలో ఉన్నదశలో ఆటువంటి సవరణ చేసే హక్కు ప్రభుత్వానికి ఉన్నదా అని ఈ పరిషత్తు సవాల్ చేసినట్టు కూడా తెలిసినది

అధ్యక్షుని పదవీ కాలపరిమితిని ఒక సంవత్సరానికి తగ్గిస్తూ రాష్ట్రప్రభుత్వం లోగడ జారీచేసిన ఉత్తర్వును సవాల్ చేస్తూ పరిషత్తు అధ్యక్షుడు రిట్ పిటిషన్ పెట్టుకొన్నారు.

ప్రదర్శన సమయాలలో మార్పులు!
రోజు 2 ప్రదర్శనలు
6-30, 9-30 గంటలకు
శనివారం, ఆదివారం, సెలవు రోజులలో
మ॥ 3-30 గంటలకు మ్యాట్నీతో



జెమినీ సర్కస్
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్
ఫోన్: 46001-40095

పంచాంగం

శనివారం, 19 ఆగస్టు 1967

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్లవంగనామ సంవత్సర శ్రావణ శుక్ల చతుర్దశి ఉదయం గం. 7-37 ని.ల వరకు. తదుపరి పూర్ణిమ శ్రవణం మధ్యాహ్నం గం. 1-44 ని.ల వరకు. తర్వాత ధనిష్ఠ వర్జ్యం సాయంత్రం గం 5-51 ని.ల నుండి గం 7-87 ని.ల వరకు.

ఉదయము ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ క్రీడారంగ సంబంధ విషయములకూ, వ్యాపారపు ఒప్పందములకూ, విలువైన వస్తువుల కొనుగోలునకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ, సినీరంగ సఫలతకూ శుభము.

వ్యాపారర గం- వెడిపెంగారములు, స్టాకులు షేర్లు యథాతథముగా నుండును. నూనెలు, నూనెగింజలు, ప్రతి, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం, 19 ఆగస్టు 67

భవితవ్యంలో కర్ణధారులెవరు?

దేశంలో 60 కి మించిన సంఖ్యలో కల విశ్వవిద్యాలయాల వసారాలలో లేక లానులలో లేక తరగతి గదులలో లేక ప్రయోగశాలలలో ఎక్కడో ఒకచోట ప్రతిభావంతులైన ఒకరో, ఇద్దరో, పదిమందో యువకులు లేక యువతులు మనదేశ వర్తమాన స్థితిగతులను పరిశీలిస్తూ ఉండవచ్చు. అలా పరిశీలించి అగమ్యగోచరంగా సాగిపోతున్న ఈ వ్యవహారాలపట్ల అసంతృప్తి చెందుతూ ఉండవచ్చు.

విశ్వవిద్యాలయాల విద్యార్థులలో అధిక భాగానికి భవిష్యత్తును గురించిన పట్టింపులేదు. బాధ లేదు. ఏ విశ్వవిద్యాలయంలోనైనా, ఏదేశంలోనైనా అధిక సంఖ్యాకులు అంతే. భవిష్యత్తులో సామాన్య వ్యవహార నిర్వహణా బాధ్యతలను వారెలాగూ చేపట్టక తప్పదు సామాన్య వ్యవహారాలను చూడటం గౌరవప్రదమైన విషయం కాదని కాదు అది చాలా ముఖ్యమైనది. చక్రం తిరగడానికి ఉపయోగపడే ఇరుసులాటిది ప్రపంచపు పనులలో దరిదాపుగా నూటికి నూరుపాళ్ళు క్రమబద్ధం చేసుకుపోవలసిన సామాన్యపు పనులే. ప్రకృతి కూడా అలాగే ఎలాటి ఒడిదుడుకులు లేకుండా ఒక క్రమపద్ధతి ప్రకారం సాగిపోతూ ఉంటుంది ఎప్పుడూ ఈ క్రమాన్ని తప్పదు. దీన్ని ఎవ్వరూ మార్చలేరు ఎంత మహా శక్తివంతులైనా సరే.

కాని మానవ వ్యవహార నిర్వహణలో ఇందుకు భిన్నంగా వ్యవహరించిన వ్యక్తే సమాజాన్ని ముందుకు తీసుకువెడతాడు వలుగురితోపాటు నడుచుకునే భయస్తులు సమాజాన్ని ఏనాడూ ఉద్ధరించలేరు. వ్యక్తిగత హక్కులకోసం నిలబడి పోరాడగల శక్తిమంతులే ఏనాడైనా పాత విలువలను మార్చి సమాజాన్ని, జీవితాన్ని పురోగమింపజేయగలిగారు. ఈ రెండవవర్గంవారే తమ శక్తియుక్తులతో. ఆందోళనోత్సాహంతో అభ్యుదయాన్ని సాధించగలుగుతారు చరిత్ర పుటలను తిరగవేస్తే మనకు ఈ సత్యమే రూఢమవుతుంది. లేనట్లయితే భయస్తులైన మొదటి వర్గంవారు కేవలం మనమ చరిత్రకు పూర్వపు ఆదిమ మానవునిగానే ఉంచేవారు. వాగరకత అభివృద్ధి చెందడానికి మూలకారణం రెండవ వర్గంవారే. న్యూటన్ ఈ మొదటివర్గానికి చెందినవాడే అయి ఉన్నట్టయితే చెట్టుపైనుండి క్రిందపడిన యాపిల్ అలా ఎందుకు పడినది, ప్రకృతి ధర్మాలేమిటి అనే ఆలోచనలలో పడకుండా ఆ యాపిల్ ను తిని సంతృప్తి చెందేవాడు.

కొందరు వ్యక్తులు జిజ్ఞాసవల్ల బాధితులవుతుంటారు. వారే అంటే వారుమాత్రమే సమాజానికి ఆశాజ్యోతులు.

ఆరంభంలో ప్రస్తావించినట్టు మన ఆధునిక విశ్వవిద్యాలయాలలో కూడా గొట్టాం పట్లాము, వెన్నులేని రవికెలే సర్వస్వము అని భావించక దేశ భవిష్యత్తుగురించి ఆలోచించే వ్యక్తులు కొందరు లేకపోలేదు.

మన దేశ సమస్యలను స్థూలంగా ఐదు వర్గాలక్రింద విభజించవచ్చు. ఆహార ధాన్యాలు, నివాస గృహాలతోసహా నిత్యజీవితావసర వస్తువుల కొరత. కోసినది వరదలవలె క్షణక్షణం పెరిగిపోతున్న ధరలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనే తగాదాలు, ప్రతి రాజకీయ పార్టీలో తిరుగుబాటు దారులు, శాసన సభలలో క్రమశిక్షణను, సభా మర్యాదలను బొత్తిగా పాటించకపోవడం, ఎన్ని అక్రమాలనైనా సహించి మనం మితిమీరిన ఓరిమితో వ్యవహరిస్తున్నప్పటికీ పొరుగు రాజ్యాలు రెండు మనపై ఎప్పుడూ దురాక్రమణకు యత్నిస్తూ ఉండటం, ఒక దారీ తెన్నూ లేకుండా పోతున్న అసంఖ్యాక రాజకీయ పార్టీలు, ప్రజలలో ఐక్యత లోపించడం. ప్రభుత్వం సమాజంలోని ఏ రంగాన్ని ఎప్పుడు వశపరచుకుంటుందో తెలియనందువల్ల కలిగే భయం, ఇవీ మన సమస్యలు.

ఫలితంగా ప్రతివ్యక్తి ఒక విధమైన నైరాశ్యానికిలోనై మన ప్రజా ప్రభుత్వ పాలనలోకన్న బ్రిటిష్ పాలనలోనే మనకు వ్యక్తి స్వాతంత్ర్యం ఎక్కువగా ఉండేదనే అభిప్రాయానికి వచ్చాడు.

విదేశ పాలకులకన్న మనం ఎన్నుకున్న ప్రతినిధులే మనను ఎక్కువ భయపెట్టగలుగుతున్నారంటే ఎలా? ఒక్క సమస్యనైనా వారు పరిష్కరించలేక పోతున్నారంటే ఎందుకు? వారిలో సృజనాత్మకశక్తి నశించిపోయింది. ఒక సమస్యను పరిష్కరించబోయి రెండు కొత్త సమస్యలను సృష్టిస్తున్నారు

దేశంలోని పలు విశ్వవిద్యాలయాలలో నేడు ఇంచుమించు అరాచక స్థితి ఉన్నప్పటికీ మనం ఆందోళన చెందవలసిన పని లేదు. వయోజన ఓటింగు పద్ధతిలోకూడా, రాబోయే నాయకత్వం విశ్వవిద్యాలయాలకు చెందినదై ఉండక తప్పదు. అందుచేత నేడు విశ్వవిద్యాలయాలలో అల్ప సంఖ్యాకంగా ఉన్న జిజ్ఞాసువులే దేశానికి ఆశాజ్యోతులు. వారు దేశ సారథ్యం వహించినప్పుడు వర్తమాన దుస్థితినుండి దీన్ని బయటకు లాగడం వారి బాధ్యత అనుకుంటుంది. కొంచెం ముందు వెనకైనా ఆ సమయం వచ్చి తీరుతుంది.

అతివాద కమ్యూనిస్టులోని తీవ్రవాదులు చీలిపోయి మరోపార్టీ స్థాపించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో వైద్ధాంతిక విభేదాల సమస్యపై ఇంతకాలంగా వాయిదావేసుకొన్న నిర్ణయాన్ని గైకొనడానికై అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశాలు నేడు మధురైలో ప్రారంభమౌతున్నాయి.

అయితే అయోమయ స్థితిలో పడిపోయిన అతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోకి పోవటంకన్నా తమలో ఏర్పడిన విభేదాలపై చర్చతో ఈ సమావేశాలలో అధికభాగం గడిచిపోగలదని అభిజ్ఞులైన పరిశీలకులు పేర్కొంటున్నారు.

నాలుగునెలల క్రితం పార్టీ కేంద్ర కమిటీ సమావేశాలు కలకత్తాలో జరిగినప్పటినుండీనేటి రక్షుగలమధ్యకాలంలో శరవేగంతో పక్షు పరిణామాలు సంభవించాయి పార్టీలోని తీవ్రవాద ధోరణులు విజృంభించాయి గత సమావేశం నాటికి నక్సల్ బారి సమస్య అనేదానికి ప్రచారం ప్రాధాన్యం కూడా లేదు. తదుపరి అక్కడ తీవ్రవాదులు చెలరేగడంతో దేశంలో వార్తా పత్రికలలో ప్రముఖంగా లభించిన ప్రచారంపార్టీని కొంత ఇరకాటాన పెట్టింది.

అతివాద కమ్యూనిస్టులలోని తీవ్రవాదుల కార్యకలాపాలు పశ్చిమ బెంగాల్ లో విజృంభించాయి. అయితే అతివాదులకు ప్రజలలో విశేషంగా పలుకుబడి వున్న కేరళలోను ప్రజలలో చెప్పుకోతగినంతగా పలుకుబడిలేని గుజరాత్ ఢిల్లీలలోను పార్టీ నాయకత్వానికి తీవ్రవాదులవల్ల పెడదనప్పలేదు.

దేశంలో వివిధ ప్రాంతాలలోని యు.యస్ ఐ. కార్యాలయాలు జరిపిన పరిశీలనలో అతివాద కమ్యూనిస్టుపార్టీ అంతర్గత విభేదాలను గురించి దిగువ పేర్కొన్న సమాచారం లభించింది :

అస్సామ్‌పై నక్సల్‌బారి ప్రభావం

విస్తృతమైన తేయాకుతోటలలోను, ప్రత్యేకించి ఎప్పుడు కల్లోలితంగానే ఉంటూవచ్చిన శిబ్‌సాగర్ జిల్లాలోనిటీలా బారీ సబ్ డివిజన్ ప్రాంతంలోను, "నక్సల్ బారి" తరహాలో సమస్యలు పరిష్కరించాలని పార్టీ నాయకత్వంపై పార్టీలోని ఒక వర్గం ఒత్తిడి తెచ్చింది. రాష్ట్ర నాయకులను ఒప్పించడంలో ఈ తీవ్రవాదులు "వాల్ పోస్టర్ల యుద్ధం" ప్రారంభించారు. "నక్సల్ బారి పద్ధతులే మా విధానం" అనేదివారి నినాదం. గౌహతిలోను, ఇతరతావా ఇలాంటి పోస్టర్లు అవతరించాయి.

దీనితో అతివాద కమ్యూనిస్టు పార్టీ అసామ్ శాఖ అగ్రనాయకులైన శ్రీ అచింతభట్టాచార్య శ్రీ నందేశ్వర్ తాలూక్‌దార్ ప్రభృతులకు అగ్రహం కలిగి, నక్సల్ బారి పద్ధతులను సమర్థించే వారు పార్టీ నుండి వైదొలగడమోలేక పార్టీ సూత్రాలకు కట్టుబడి ఉండటమో చేయాలని బాహాటంగా ప్రకటించారు.

తమ సభ్యత్వాలను పునరుద్ధరించుకోవడానికి నిరాకరించడం ద్వారా తీవ్రవాదులు సమాధానమిచ్చారు. పార్టీ రాష్ట్రశాఖలో అట్టివారి సంఖ్య అధికంగానే ఉన్నట్టు తెలుస్తున్నది.

బెంగాల్ మంత్రివర్గంలో చేరడం గురించి వివాదం

పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెసేతర పార్టీలన్నిటితో కలసి మిశ్రమమంత్రివర్గాన్ని స్థాపించాలని మార్క్సిస్టుపార్టీ నిర్ణయం గైకొన్నప్పుడే పార్టీలో వివాదం చెలరేగింది. తీవ్రవాదులు పోటీగా పార్టీలో మరో యంత్రాంగాన్ని, వేరుగా పత్రికలను సైతం స్థాపించుకొన్నారు.

జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని పార్టీ తప్పుగా అంచనా వేసుకొన్నది. కాంగ్రెస్ మెజారిటీ తగ్గవచ్చునని మాత్రమే వారు భావించారు. ఆ ద్వేషంతో నక్సల్ బారి ప్రాంతంలో రైతు ఉద్యమాన్ని విజృంభింప నేయడానికి పార్టీ రాష్ట్రనాయకత్వంఅంగీకరించింది.

కాంగ్రెస్ పూర్తిగా ఓడిపోయి మిశ్రమ మంత్రివర్గంలో మార్క్సిస్టు పార్టీ చేరాలని నిర్ణయించుకోవడంతీవ్రవాదులకు కంటకప్రాయమైనది. మితవాద కమ్యూనిస్టులు బంగ్లా కాంగ్రెస్ లతో ఎట్టిపొత్తు తగదని తీవ్రవాదుల అభిప్రాయం. నక్సల్ బారి ప్రాంతంలో పెద్దబోయే వారస్ (భూస్వాములలో)అధిక సంఖ్యాకుల బంగ్లా కాంగ్రెస్‌కు చెందినవారు. వారికి వ్యతిరేకంగా ఆందోళన జరపడానికి పార్టీ యంత్రాంగం అంతకు ముందు పాలా కాలంనుండి సన్నాహాలు చేస్తూ వచ్చింది.

నక్సల్‌బారిలో కల్లోలాలు చెలరేగడంతో ఆ ప్రాంతంలోని వివిధ పార్టీలసభ్యులు కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మధ్య సదభిప్రాయ లోపమేనని పార్టీ నాయకులు వెంటనే మేల్కొని జాగ్రత్తలు తీసుకోవడం పార్టీకమిటీని. సిలిగురి నివాసి సరకమిటీని వెంటనేరద్దుచేశారు

దానితో తీవ్రవాదులు రెచ్చిపోయి శ్రీయుతులు చారుమజుందార్, సరోజ్ దత్త్ కోవార్ ప్రభృతులను "విద్రోహులు" అని విమర్శించారు. పార్టీలో నిజానికి విప్లవవాదులు ఎవరు అనే అంశం ప్రతిపాదికన ఈ అగ్రనాయకులు పార్టీ నుండి వెళ్ళిపోవడం ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఉపముఖ్యమంత్రి శ్రీ సుభాష్ చక్రవర్తి ప్రభృతులు పార్టీ రద్దు చేసింది. ఈ చర్యలవల్ల మిగిలిన జిల్లా కమిటీలు కొంతవరకు తలవంచినవవే భావించవచ్చు.

మూడవ కమ్యూనిస్టుపార్టీ ఏర్పడే సూచనలు

అవకాశవాద నాయకత్వాన్నిపార్టీ కార్యకర్తలు సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు వ్యతిరేకిస్తున్నారని,పార్టీ నుండి బహిష్కృతులైన ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ కె. రామచంద్రన్ ప్రకటించారు.

కేరళ, మహారాష్ట్ర,పశ్చిమబెంగాల్ రాష్ట్రాల తీవ్రవాదులు సమావేశమై సమష్టి కార్యక్రమాన్ని రూపొందించుకొంటారని ఆయన వెల్లడించారు. వారలాచేయడమంటే దేశంలోమూడవ కమ్యూనిస్టు ఏర్పడినట్టేనని భావించవచ్చు.

"సరియైన మార్క్సిస్టు లెనిస్టు కార్యక్రమాల ప్రాతిపదికపై భారత దేశంలో సోషలిస్టు విప్లవాన్ని "సాధించడానికై పార్టీని ఏర్పాటు చేయడమే ఈ వర్గం ఉద్దేశమని శ్రీ రామచంద్రన్ అన్నారు.

మహారాష్ట్రలో అతివాద కమ్యూనిస్టు పార్టీకి అక్కడక్కడా కొన్ని ప్రాంతాలలో తప్ప బలంలేదు. తీవ్రవాదులు చీలిపోవడంతో పార్టీ బలం మరింత క్షీణించింది.

బీహార్ రాష్ట్రంలో అతివాదకమ్యూనిస్టు పరిమాణం బహుస్వల్పం. ఆ రాష్ట్రంలోమాత్రం పార్టీలో చీలికలు ఏర్పడలేదు. ధన్‌బాద్ బొగ్గుగనుల మండలంలో పార్టీ కార్యకలాపాలు ఉధృతమౌతున్నాయి. పార్టీ ప్రముఖ నాయకులు తరుచుగా ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు.

కేరళలో చాలాకాలంగా కొనసాగుతున్న చీలికలు

చీలికేరళ అతివాదకమ్యూనిస్టుపార్టీలో కలు మిగిలిన ప్రాంతాలలో కన్నా ముందునుండే ఉంటూవచ్చాయి. భారత-పాకిస్తాన్ యుద్ధ సమయంలో సైనికులకు రక్తదానం చేయడానికి శ్రీ అనిరుద్ధన్ ప్రభృతులు సంసిద్ధత ప్రకటించడం ద్వారా "రివిజనిస్టు దోరణులను" వ్యక్తపరచడం ఈ చీలికలకు నాంది పంటేది. వారప్పుడు జైలులో ఉన్నారు. పార్టీ కంట్రోల్ కమిషన్‌కు వారు తమ తప్పు ఒప్పుకొన్నారట, వారిని జాతీయాలికంగా సస్పెండ్ చేయడం జరిగింది

వీన్నికలతర్వాత ఈ చీలికలు మరింత హెచ్చినవి. పెరంబుపూర్ పట్టణంలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలోపార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగాస్థానిక కమిటీ అభ్యర్థులను పోటీపెట్టడంతో స్థానికకమిటీని పార్టీరద్దుచేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య తరుచుగా కేరళకు వస్తున్నా ఈచీలికలను తొలగించడం మాత్రం సాధ్యంకాలేదు.

కాలికట్ లో పార్టీవ్యతిరేక కార్యకలాపాల ఆరోపణపై బహిష్కృతులైన తీవ్రవాదులు శ్రీ సుందరయ్యనుచుట్టుముట్టి నినాదాలు చేశారు.

పంజాబ్‌లో మూడు ముఠాలు

పంజాబ్ లో 2 వేలమంది సభ్యులలో కూడినపార్టీ రాష్ట్రశాఖలోమితవాదులు తీవ్రవాదులు, మధ్యేమార్గ వాదులు. అని మూడు వర్గాలున్నాయి. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ లయాల్ పురి తీవ్రవాదులలోని హానిప్రతీతి

ఎన్నికలకు ముందే పంజాబ్ పార్టీలో ఈ చీలికలున్నాయి. పలుపురు ముఖ్యులకు పార్టీ నాయకత్వం సరాయిషీ నోటీసులు జారీచేశారు. వారు సమాధానమివ్వనూ లేదు. పార్టీ వారిపై చర్యనైకొననూ లేదు.

పరిమిత సంఖ్యా బలంతో కూడిన తీవ్రవాదులు శ్రీ ఎన్.కే. బోసి నాయకత్వాన కార్యాలాపాలు సాగిస్తూ ఇతర రాష్ట్రాల వారితో సంబంధాలకై "పీపుల్స్ హౌస్" అనే పత్రికను ప్రచురిస్తున్నారు.

మద్రాసు రాష్ట్రంలో ముదురైతిరుచిరాపల్లి కోయంబత్తూరు ప్రాంతాలలోనే పార్టికి పలుకుబడి ఉన్నది. పార్టీ రాష్ట్ర నాయకులైన శ్రీ పి. రామమూర్తి మాటకు పార్టీవర్గాలలో తిరుగులేదు. చీలికలు ఏర్పడిన సూచనలు వ్యక్తం కాలేదు.

ఆంధ్రప్రదేశ్ లో కూడా పార్టీలో విభేదాలు ఇప్పుడిప్పుడే బయటికి పొక్కుతున్నాయి. రాష్ట్రపార్టీ నాయకత్వం శ్రీయుతులు సుందరయ్య బసవపున్నయ్య మోటూరి హనుమంతరావు చేతుల్లోఉన్నది. వారుముగ్గురు పార్టీలో తీవ్రవాద దృక్పథం కలవారుగా పేరు పడ్డారు. తీవ్రవాద ధోరణికి, సామ్యవాదులైన మధ్యతరగతి నాయకత్వానికి మధ్య అభిప్రాయ భేదాలున్నాయి.

శ్రీ తమ్మిన పోతరాజును, మరికొందరు సభ్యులను పార్టీ నుండి బహిష్కరించి, విజయవాడ పట్టణ మీటింగ్ పార్టీ రద్దుచేసింది. కడపజిల్లా కమిటీ కార్యదర్శినికూడా అవే కారణాలవల్ల తొలగించారు.

రాష్ట్ర అసెంబ్లీలో సభ్యులైన శ్రీ రజబ్ అలీ, మాజీపార్లమెంట్ సభ్యుడు శ్రీ ఉద్దంరాజు రామం, నల్లగొండ జిల్లాకు చెందిన శ్రీ దొడ్డా నరసయ్య ప్రభృతులు పార్టీ రాష్ట్రనాయకత్వాన్ని సవాలుచేసే సూచనలుకనిపిస్తున్నాయి. ఇంతవరకు, పార్టీపై రాష్ట్ర నాయకత్వం అధికారం కట్టుదిట్టంగానే ఉన్నది. బెంగాల్ వలె చీలికలు ఇక్కడ వ్యక్తం కాలేదు.

కుటుంబ నియంత్రణ ప్రచారంలో ఆయుర్వేద వైద్యులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి

విజయవాడ ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్సు కార్యనిర్వాహక వర్గ సమావేశము ప్రెసిడెంటు శ్రీ కవిరాజు మోహన్ అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు రాష్ట్ర ఆయుర్వేద ఉద్యమ కార్యక్రమములు సమీక్షించిన తరువాత యీ క్రింది తీర్మానములు చేయబడినవి.

ఆంధ్ర ఆయుర్వేదబోర్డు ఇండియన్ మెడిసిన్ బోర్డులను విలీనము చేసి ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్ల బోర్డు ఏర్పాటుచేయనున్న యీసమయములో దానికి సంబంధించిన చిత్తుచట్టమును ప్రజాభిప్రాయమునకుప్రచురించవలసినదిగా యీ సభవారు ఆంధ్రప్రదేశ్ అరోగ్యశాఖా మాత్యులను కోరుతూ తీర్మానించడమైనది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు చేయుచున్న కుటుంబ నియంత్రణ ప్రచారకార్యక్రమములో ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్సు గ్రామములో ప్రచారము చేయగల అవకాశములు గలవు గనుక వారిని వినియోగించు కొనుటకు ప్రచారక కార్యక్రమము అందజేయవలసినదని-వేలాది ప్రాక్టీషనర్సు సభ్యులైయున్న ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ సరుగుర్తింపనవలసినదిగా యీ సభవారు కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖామాత్యులను కోరుతూ తీర్మానించడమైనది.

ఆయుర్వేద ప్రచారమునకు,కుటుంబ నియంత్రణ ప్రచారమునకు యెక్కువ కృషిచేయుచున్న "కవిరాజ్" పత్రికను ప్రాక్టీషనర్సు, ప్రజలు అభిమానించి సభ్యులుగా చేరవలెనని ప్రభుత్వమును ఇతిక సేవను పరిశీలించితగిన లోపాలు అభ్యర్థపరచవలసినదని యీ సభ వారుకోరుకూ తీర్మానించడమైనది.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అంతటను వర్తించే సంస్థయని గుర్తించి రాష్ట్ర ఆయుర్వేదోద్యమమునకు తీర్చిదిద్దిన కార్యక్రమము కలిగిన వారితోరూపొందించ [illegible] సభ్యులనిగుర్తించి వారికి [illegible] చేర్చించి పలువురు వారంతా చెల్లించి. రాష్ట్రములో అత్యధిక బలముగల సంస్థగా రూపొందించుటకు తోడ్పడవలసినదిగా యీసభవారు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

1967 నవంబరు 17వ తేదీ నాటికి ఆంధ్రలో ఆయుర్వేద ఉద్యమము ప్రారంభించబడి ఏబదివంద్లుపూర్తికాబడినది గనుక నాడు వజ్రోత్సవములు జరుపుటకు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

మహాసభలో రాష్ట్ర ఉద్యమములో ఉత్తమస్థాయిలో పనిచేసి తోడ్పడిన పండితులను కార్యకర్తలను గౌరవించి అభినందించి. సన్మానించే కార్యక్రమమును యేర్పాటుచేయుటకు యీసభవారు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

సెప్టెంబర్ నెలనుండి రాష్ట్ర వ్యాప్తముగా సర్వటించి జిల్లా సభలు జరుపుటకు అధ్యక్షులు కార్యదర్శులను ఒకప్రణాళిక తయారు చేయుటకు అధికారమిచ్చుచు తీర్మానించడమైనది.

ప్రముఖ అయుర్వేద వైద్యులను ఆంధ్రవైద్య సమ్మేళనం పూర్వ అధ్యక్షులుమరియు వైద్యరాజవస్తాదు సెంట్ స్వామిగారి మరణమునకు చింతిల్లుతూ తీర్మానించి సానుభూతిని వెల్లడించుటమైనది.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పరీక్షలలో హాజరగు వారిలో రిజిస్టర్డ్ మూడేండ్లు దాటి సబ్జక్టులలో నున్నవారికి అక్టోబరులో జరుగుసరీక్షలు తుది గడువు గనుక అందరు పాల్గొని కృతార్థులు కావలెనని హెచ్చరిక చేయుచు తీర్మానించడమైనది.

ఆంధ్రలోని ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషను ముఖ్యముగా అనుభవ వైద్యులకు రాసున్న కొత్త చట్టము నుండి జరుగబోదని తెలియుచున్నది గనుక మిగిలివున్న స్వల్ప వ్యవధిలో ఆంధ్ర ఆయుర్వేదబోర్డులో పొందవలెనని హెచ్చరిక చేయుచు తీర్మానించడమైనది.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.గోవిందరాజులు వందన సమర్పణచేయుటతో సభ ముగిసింది.

నిజామాబాద్‌లో కత్తి ఎరువుల జప్తు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఆగస్టు 18

నిజామాబాద్ గంజ్ ఆవరణలోని కొన్ని దుకాణాలలో హెచ్.సి.యఫ్ కంపెనీవారి ఖాళీసంచులలో కత్తిచేయబడిన ఎరువులు కంపెనీ ధరలకన్న తక్కువ ఖరీదుకు అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నట్టు అందిన వార్తలను విచారించి విషయాలను తెలుసుకొనుటకై హైద్రాబాద్ కెమికల్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వేమ్‌రాజ్‌మాథుర్, గత బుధవారం నిజామాబాదును వచ్చి పెక్కు దుకాణాలకూ వెళ్లి అచ్చట అమ్మబడుతున్న ఎరువులను పరీక్షించారు గోశాల ఎదుటనున్న డి. సిషన్ దుకాణంలోకి త్తి ఎరువుల నకలీసంచులు పెక్కు పట్టుబడినవి. యీ దుకాణంలోని సరుకునుఅప్పు చేసుకున్నారు. జిల్లా ఫెర్టిలైజర్ యిన్‌స్పెక్టరు, పైదుకాణంపై చార్జీషీటు తయారుచేసి, కేసు విచారణ ప్రారంభించినారు.

యమ్‌చా గ్రామంలో హత్య

నవ్విపేట పోలీసుస్టేషన్ తహశీల్ యెమ్‌చాగ్రామంలో పాపామియాఅను యువకుడు హత్యకావింపబడి, మృతదేహము ఒక కొట్టమువద్దపడవేసి వుండినది. హత్యవార్త అందగానే నవ్విపేట పోలీసులు యెమ్‌చా గ్రామం విచ్చేసి పంచనామా అనంతరము మృతుదేహాన్ని శవ పరీక్ష నిమిత్తము నిజామాబాదు ప్రభుత్వఆసుపత్రికి పంపినారు. నిజామాబాదు పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ విల్లే యీ కేసును విచారించుచున్నారు.

విద్యా వ్యవహారాల శిక్షణమండలికి వచ్చేనెల ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 18

హైదరాబాద్‌లో విద్యా వ్యవహారాల పరిశోధన,శిక్షణ మండలికి కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన సెప్టెంబర్ 5వ తేదీన ప్రారంభోత్సవంచేస్తారు

ప్రజావాణి

కుటుంబ నియంత్రణ: అసభ్య విధానాలు

ఆర్యా,

మన భారత ప్రభుత్వము రూపొందిస్తున్న చట్టాల సంఖ్య ఇంకే దేశములో ఉండదనుకొంటాను మన దేశములో చట్టాల సంఖ్య అధ్యధికము. వాటిని అమలుపరచే సంస్థ అరుతక్కువ. ఇదే విషయాన్ని మన భారత ప్రభుత్వ మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్ కుమార్ సేన్ (పదవిలో ఉన్నప్పుడు) ఉద్ఘాటించిన విషయం గమనార్హం తక్కువ చట్టాలను రూపొందించి వాటిని సక్రమంగా అమలుపరచేట్టు చూసినప్పుడే ప్రజలు చట్టాల విలువను గ్రహిస్తారు.

కాని ప్రభుత్వము పరకట్ను నిషేధ ముపై చట్టము రూపొందించినారు. కాని అది ఎంతవరకు అమలు జరుగుతున్నది అనిచూచే వారు లేరు. వరకట్నం తీసుకునేపద్ధతి ఇంకా ఇప్పటికీ పూర్తిగా వ్యాప్తిచెంది ఉన్నదనే విషయం అందరికీ తెల్సింది.

కుటుంబ నియంత్రణపై ప్రజలలో నైతికంగా దేశపరిస్థితులను వివరించి దానికి ప్రజల తోడ్పాటు ఎలా అవసరమో తెలియ చెప్పేందులు మన ప్రభుత్వము బలవంతగా కుటుంబ నియంత్రణను అమలుచేయ బూనుకోవడము ఆక్షేపణీయము. కుటుంబ నియంత్రణను ప్రజలంతా పాటించవల్సిందే కాని అది బలవంతంగాకాదు.

పార్లమెంటు సమావేశంలో నిర్బంధ కుటుంబ నియంత్రణ పథకాన్ని అమలుకు చట్టాన్ని ప్రవేశపెట్టాలని సంకల్పించినట్టు తెలుస్తున్నది. ముగ్గురు పిల్లలకంటే ఎక్కువ ఉండరాదని బాలికల వివాహ వయస్సును 20 సంవత్సరాలకు పెంచాలని నిర్ణయంగైకొన్నారని పత్రికలు వార్తలు ప్రచురించాయి.

ఈ విధానము ఎంతవరకు సమంజసము? ఇది కాగితాలలో చట్టాలు రూపొందించే విషయంకాదు. కోట్లాది కుటుంబాల ఆతరంగిక సమస్య. ప్రజా శ్రేయస్సుకై ఏర్పడ ఈప్రభుత్వము ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా చట్టాలు రూపొందిస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు.

బాలికల వివాహవయస్సు 20సంవత్సరాలకు పెంచటంవల్ల జనాభా ఉత్పత్తి తగ్గిపోతుందనుకున్నారు. అయితే బాలికల వివాహ సమస్య కూడా ప్రభుత్వాధికారానికి చెందిన విషయమేనా? అలాగే దినముగడవని స్థితిలో ఉన్న సామాన్యుడు ఆడపిల్లలను 20 సంవత్సరములు పోషించగలడా?

ఎక్కడైనా 20 సం॥ లోపు ఉన్న వారికి వివాహము జరుగుతుంటే ప్రభుత్వము ఆ వివాహాన్ని ఆపగలదా? అప్పుడు చట్టోల్లంఘన జరగడానికి దారి తీస్తుంది ఇలాంటి చట్టాలు ప్రజలకు కీడుచేస్తాయి.

ప్రభుత్వాలు ఏర్పడేది ప్రజా సంక్షేమము కొరకే అంటేగాని ప్రతివిషయమై ప్రజలపై నిర్బంధాలు. ఆంక్షలు విధించటము ప్రజాస్వామ్యానికే ప్రమాదకరము.

ఒకవేళ కేంద్ర ప్రభుత్వము ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ఇలాంటి చట్టాలు తేవడం జరిగితే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట పూర్తిగా దెబ్బతింటుంది.

ఆరోగ్య శాఖామంత్రి శ్రీ యస్. చంద్రశేఖర్ పదవిలోకి వచ్చిన మిమ్మట ఆయనగారు వింత వింత ఆలోచనలు చేస్తున్నారు.

కాబట్టి ఇకనైననిర్బంధ విధానాన్ని విరమించి, ప్రస్తుతంవలె పూర్తిగా కుటుంబ నియంత్రణను స్వేచ్ఛగా అవలంబించే టట్టుగా ప్రోత్సాహించగలరని ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

బి.రాం డెనార్డిన్
హాయత్‌నగర్

* * *

సురవరంలో బియ్యం కొరత

ఆర్యా

మెదక్ జిల్లాలోని, 14 మైళ్ళ దూరములోనున్న సురవరం గ్రామ ప్రజలకు స్టాకు రేటుకై నా బియ్యంపంపిణీ చాల ఇబ్బందిగా వున్నది. పగలెల్ల కష్టించి పనిచేసే గృహస్థులకు చేతుకూలీ నిరికి బియ్యం కొరకై మలమల మాడుచు బాధపడుచున్నారు. కావున ఈ గ్రామములో బియ్యంరేషన్ పంపుపర్యాటుచేసి ఈకొంతను తీర్చగలరని అధికారులను కోరుచున్నాను.

వి. అనంతరెడ్డి
సురవరం

* * *

కొత్తపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలి

ఆర్యా

కరీంనగరమునకు పశ్చిమముగా ఐదుమైళ్ళ దూరములగల గ్రామము కొత్తపల్లి. ఈగ్రామమునందు దాదాపు 10,

రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేవరకొండ

దేవరకొండలోని వివిధప్రాంతాలలో స్వాతంత్ర్యదినోత్సవము అతివైభవంగా జరిపారు. ఉదయం విద్యార్థులు ప్రభాత ఫేరీ జరిపారు. ఉన్నత పాఠశాలలో శ్రీ కె. జానకిరామయ్య మాధ్యమిక పాఠశాలలో శ్రీ వి. ధర్మారావు, బాలికోన్నత పాఠశాలలో శ్రీమతి జి. సుశీల, కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ జి. గోపాల్ రెడ్డి పంచాయితీ సమితిలో రంగారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు బహూకరించారు.

సదాశివపేట

ఆగస్టు 15వ తేదీనాడు సదాశివపేటలోని నూతన ప్రాథమికపాఠశాలవిద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఉదయం 7గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. శంకరంగౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

పెద్దాపూర్

మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకా పెద్దాపురంగ్రామ కేంద్ర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాలను జరిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. మల్లారెడ్డి, పాఠశాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు విద్యార్థులకు మిఠాయిలు బహూకరించారు. ఆ తరువాత జరిగిన సభలో నిబంధనలు ఉత్సవ ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు.

గుమ్మక్కల

మఖ్తల్ తాలూకా గుమ్మక్కల గ్రామములో ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్యాలయంపై సర్పంచ్ శ్రీ డి. రాంచంద్రరావు ఉదయం 8 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు జరిపి వెగ్గెనవారికి బహుమతులు ప్రదానం చేశారు. సాయంకాలం బహిరంగ సభ జరిపారు.

విజయవాడ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్

విజయవాడలోని ఆర్.టి.సి. బస్ డిపోలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగినవి. ఈ సందర్భంగా, విజయవాడ డివిజన్ ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డివిజనల్ కంట్రోలర్ శ్రీ జి. ప్రభాకరగుప్త రోడ్ ట్రాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్‌కు ప్రారంభోత్సవము చేశారు. మెకానికల్ ఇంజనీరు శ్రీ ఇ. రాజగోపాల్ సభకు అధ్యక్షత వహించారు. అంతకు పూర్వం శ్రీ ప్రభాకరగుప్త జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

విజయనగర్ కాలనీ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాజధానిలోని విజయనగర్ కాలనీ వెల్ఫేర్ ఎసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక సభకు సుప్రసిద్ధ కవి శ్రీ నాయని సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. వి. రమణరావు సభికులకు స్వాగతం చెప్పారు. పి మ్మల డాక్టరు పి. నారాయణరెడ్డి, శ్రీయుతులు శశాంక, పోతుకూచి సాంబశివరావు, తుంగుర్తి విశ్వనాథశాస్త్రి, జానాబుద్దీన్, హరినారాయణ శర్మ, శ్రీమతి రాధా సుబ్రహ్మణ్యం తమ కావ్య ఖండికలను గానం చేశారు. శ్రీ నాయని సుబ్బారావు "అగ్గిపెట్టె" పై రచించిన వ్యంగ్య గీతికను హృదయంగమంగా వినిపించారు.

కార్యదర్శి శ్రీ కె. కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పంజగుట్ట

పంజగుట్ట పౌరుల సమ్మేళనాల కార్యాలయం వద్ద శ్రీ ఎం. సురసిమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు సభలో శ్రీ జి. లింగమయ్య అధ్యక్షతవహించారు. ఆటలపోటీలలో నెగ్గినవారికి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ యం. శ్రీదయ్య వందన సమర్పణ చేశారు.

పరిగిపూర్

ఆదిలాబాద్ జిల్లాలోని పరిగిపూర్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి. గ్రామపంచాయితీ సర్పంచ్ శ్రీ యం. రామారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయమును వర్ణించడానికి సమావేశం గానంచేశారు. బాలలకు మిఠాయిలు పంచారు.

శ్రీనివాస కళాసమితి

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శ్రీనివాస కళాసమితి సభ్యులు శ్రీ వి. ఎస్. ఎస్. రామానుజం శ్రీ కె. ప్రేమానందాచార్యుల అధ్యక్షతలో జరిగిన సభ్యులు ఉత్సవ ప్రాముఖ్యాన్ని గురించి సభలో ఉపన్యసించారు. శ్రీ ఎ. రాజగోపాల్ ముఖ్య అతిథిగా ఎదో.

సెప్టెంబరు 15 న ఆర్యసమాజ్ మందిరంలో ద్వితీయ వార్షికోత్సవాలను రవీంద్రభారతిలో జరపడానికి సభ్యులు సర్వత్రా సిద్ధమైనారు తీర్మానించారు.

మహబూబ్‌నగర్ యువజన సంఘం

మహబూబ్‌నగర్ పట్టణ యువజన సంఘం సభ్యులు, ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవంజరిపారు. సూర్యోదయసమయంలో సభ్యులు పతాక వందనం గావించారు. ఉదయం 11గంటలకు ప్రముఖ వ్యాయామవీరుడు మసూద్ అలీఖాన్‌కే అధ్యక్షతతో బహిరంగ సభ జరిగింది ఈ సభకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనారు ఉత్సవ ప్రాముఖ్యంపై పలువురు ఉపన్యసించారు. సంఘ కార్యదర్శి ఆర్. రాంరెడ్డి వందన సమర్పణ గావించారు.

చెప్పల్ బజార్

జూన్ ప్రకాష్ శక్త సమాజ్ అధ్వర్యంలో చెప్పల్ బజార్ చౌరస్తావద్ద స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ప్రణాళిక, న్యాయశాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ జగ్‌జీవన్ ప్రసాద్ జైస్వాల్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నాగేందర్ రావు సభికులకు స్వాగతము చెప్పారు.

గన్‌ఫౌండరీ

గత రెండు దశాబ్దాలలో దేశము సాధించిన ప్రగతిని గూర్చి శ్రీ పి. నారాయణరెడ్డి వివరించారు.

రాజేయే మూడుమాసాలలో మన రాష్ట్రంలోని కొరతలు మసిపోగలవని ఆయన అన్నారు.

ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేయడం యువకుల కర్తవ్యమని తెలియజేస్తూ వాటి నివారణలో ప్రభుత్వంతో సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

జగజీవన్ ప్రసాద్ జైస్వాల్ తమ అధ్యక్షోపన్యాసంలో స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు.

షాద్‌నగర్

షాద్‌నగర్ సాంస్కృతిక సాహిత్య సంఘం అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి. సమితిలోని ఉన్నత తరగతుల విద్యార్థులకు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిపారు. సాయంత్రం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగసభకు సంఘం అధ్యక్షులు శ్రీ యస్. రుక్మారెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు తహసీల్దారు పూర్ణచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు, శ్రీ వై. రామారావు వందన సమర్పణగా వివరించారు.

ఆసఫ్ నగర్

చాదా పెద్దమ్మ బాలుర సంఘ గ్రంథాలయ అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ కోటాటినారాయణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షులు కె. వర్దనరావు, వారాయణరావుగారిని పుష్పమాలాలంకృతులను చేశారు. సంఘ కార్యదర్శి జి. సదానంద్ రావు వందన సమర్పణ చేశారు.

కర్నూలులో సాంస్కృతిక ప్రదర్శనం

స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని నేడు సాయంకాలము స్థానిక టౌన్‌హాలులో శ్రీ నటరాజ సృజనకళానికేతన్. శ్రీ శ్రీనివాస నాటక కళాసమితివారి సంయుక్త ఆధ్వర్యములో సాంస్కృతిక ప్రదర్శనాలు ఏర్పాటయినాయి.

ఈ సందర్భములో ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన సమావేశానికి శాసనసమండల సభ్యులు శ్రీ హాలాది రామయ్య అధ్యక్షతవహించారు. నటశేఖర శ్రీ వుల్లిసిమ్మ సుబ్బనారాయణ ఈ సభా కార్యక్రమానికి ప్రారంభోత్సవము చేశారు.

ఈ సందర్భములో శ్రీయుతులు యస్. రామకృష్ణ, యస్. ఎం. శంకర శర్మ, జి. సుబ్బరామచౌదరి, యస్. యస్. గుప్త ప్రభృతులు నాటక కళా ప్రశస్తిని గురించి ప్రసంగించారు.

పసూరి ఏ అరుణ, రుక్మిణి, జ్యోతి ఉయ్యాలపాట్టి, అసూరాధ, సుబ్బలక్ష్మి పదమ్ లక్ష్మి మొదలగువారు శ్రీ బి. ఆంజనేయులు ధర్మకర్తల్లోనూ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కళాసమితి వారు శ్రీ శ్రీనివాస సమితి సాంస్కృతిక గానము అనే నాటకము ను చదివి అందాన్ని ప్రదర్శించారు.

తిమ్మాపూర్

మెదక్ జిల్లా తిమ్మాపూర్ గ్రామములో ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగినవి. ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పతాకావిష్కరణ పాఠశాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉపన్యాసపోటీలలో పాల్గొన్నవారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాలురకు ఆటల పోటీలు సాయంకాలం, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినవి. గ్రామ సర్పంచ్ శ్రీ రాంరావు బహుమతుల ప్రదానము చేశారు.

రెజిమెంటల్ బజార్

రెజిమెంటల్ బజార్ లోని రాణా ప్రతాప్ క్లబ్ అధ్వర్యాన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర కార్మిక సమాచారశాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయంత్రం జరిగిన ఉత్సవసభలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కొండల్ రెడ్డి ఉత్సవాల సందర్భంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. సంగీత కచేరీతో ఉత్సవ కార్యక్రమాలు ముగిసినవి.

గోపూరు పాఠశాల

నిజామాబాద్ జిల్లాలోని గోపూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో, పాఠశాలవిద్యార్థులు స్వాతంత్ర్యదినోత్సవం జరిపారు. ఈ ఉత్సవంలో, పుర ప్రముఖులు రైతులు అతి ఉత్సాహంతో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తరువాత పర్వాటయిన బహిరంగసభలో శ్రీ టి. సర్వయ్య దేశ ఆహార పరిస్థితిపై ఉపన్యసించారు.

బాలురకు ఆటలపోటీలు జరిపి వెనుకవారికి బహుమతులను ప్రదానం చేసి, అల్పాహార విందు జరిపారు.

మోత్రా ఉన్నతపాఠశాల

నిజామాబాద్ జిల్లా మోత్రాలోని జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల విద్యార్థులు ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. ఆర్. జి. రెడ్డి త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠించారు.

ఈసందర్భంగా జరిగిన బహిరంగ సభకు గ్రామసర్పంచ్ శ్రీ బి. శాయారెడ్డి, అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రాజారెడ్డి, టి. వాంయమరెడ్డి ఎస్. ఎస్. వి శర్మ, ఎమ్.ఎ. జలీల్, జి. ఆంధ్రారెడ్డి ఉపన్యసించారు.

పద్మాల సమ్మేళనం

కీమగల్ బ్లాక్‌లో గల పద్మాల సమ్మేళన గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగినవి జూనియర్ పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. గంగారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బాల బాలికలకు మిఠాయిలు బహూకరించారు. ఆటల పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు గ్రామసర్పంచ్ శ్రీ టి. బ్రహ్మయ్య బహుమతులను ప్రదానం చేశారు.

సీతారాంబాగ్‌లో హయగ్రీవోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 18

సీతారాంబాగ్‌లోని సంస్కృత కళాశాల ఆవరణలో ఆగస్టు 19,20 12 తేదీలలో శ్రీ హయగ్రీవోత్సవాలు జరుగును. ప్రతిరోజు ఉదయము సాయంత్రములందు స్వామివారి అర్చనాదులు జరుపబడును. 19వ తేది ఉదయం స్వామివారి పాలుప్రతిష్ఠ, సాయంత్రం వాస్తుపరిచన పోటీలు. 20వ తేదీ ప్రహ్మశ్రీ కుండపల్లి పరిసిపాలం, శ్రీమాన్ మరింగంటి శ్రీ రంగాచార్యుల ఉపన్యాసాలు, 21వ తేదీన సాహిత్య సమావేశాలు జరుగుతాయి. సాహిత్య సమావేశంలో శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారు ఉపన్యసిస్తారు.

కర్నూలులో కవి సమ్మేళనం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, ఆగస్టు 18

పంచవర్ష ప్రణాళికా ప్రచార శాఖ ఆధ్వర్యములో యీ నెల 15 వ తేదీ సాయంకాలము స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరములో కవి సమ్మేళనము జరిగింది.

ఈ సందర్భములో పర్వాటైన సమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ బి. కె. రావు అధ్యక్షత వహించారు. ప్రచార శాఖ అధికారి శ్రీ నర్సరావుల సుబ్బారావు పాల్గొనగములో అతిథులకు స్వాగతము చెప్పారు.

శ్రీయుతులు గడియారము రామకృష్ణశర్మ, షేక్ దావూద్ సాహెబ్ యం. శ్రీరామమూర్తి, యస్. సత్యనారాయణ, శ్రీమతి యస్. పద్మావతి, కుమారి యం. కె. జేకమ్ స్. వి. శ్రీదేవి ప్రభృతులు తెలుగులో స్వీయకవితా గానము చేశారు. శ్రీ మన్నవ్ రంజన్ ఉర్దూలో స్వీయకవితా పఠనం చేశారు.

జిల్లా సహాయక పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ డి.వి.వి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్ర నిర్మాణానికి కేంద్ర ఆమోదం

రాజ్యసభలో ఏ. కె. ఆర్. వి. రావు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు.ఎన్.ఐ.)

కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్రాన్ని నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించిందనీ ఎలుగెత్తగలదనీ రవాణాశాఖామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ కేంద్రం పూర్తిగా సిద్ధమైన పిమ్మట దీన్లోకి 66 వేల టన్నుల రవాణాపాటవంకల రెండు నౌకలను ఏటా నిర్మించగలదని డాక్టర్ రావు అన్నారు.

జపాన్ చెందిన మిట్సు బిషి పారిశ్రామిక సంస్థలో కొత్త పరికరాలపై సహకారాన్ని చర్చలు జరపాలని ప్రభుత్వం సంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కేంద్రం నిర్మాణానికి ఇప్పటి ధరల స్థాయిలో 26 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదనీ, అందులో మారక దేశీయ వ్యయం 8 కోటి నిలయిన వివరించారు

దేశంలోని నౌకా రవాణా రంగం అవసరాలను తీర్చడంలో ఈ కేంద్రం చాలావరకు తోడ్పడగలదనీ, మరొక్కడ నిర్మితమైన నౌకలకైనా ఇక్కడి తయారయ్యే సరుకులు వాడ్యంలో తిసి పోవని విశ్వసిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

నెలాఖరులోగా తాత్కాలిక సహాయాన్ని చెల్లించాలి

ఆర్. టి. సి. సిబ్బంది అధ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18

రోడ్డు రవాణా సంస్థ గుమాస్తాల సంఘ సభ్యులు గత ఆదివారం సమావేశమై సిబ్బందికి ఎలాయిలతో సమాతత్కాలిక సహాయాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని అమలుకు సత్వరి చర్యలు గైకొనాలని ఆర్. టి. సి. అధికారులను కోరారు.

ఈ నెలాఖరులోగా ఆర్. టి. సి సిబ్బందికి తత్కాలిక సహాయం అందజేయకపోతే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని అమలు జరిగేటట్లు చూడడానికై మూకా ఉమ్మడిగా ప్రయత్నాలు జరపడానికి సమావేశంలో నిశ్చయించారు.

సమ్మేళనాలలో సిబ్బంది గైర్ హాజరయిన రోజులను రాలీరోజు సెలవులో భాగంగా పరిగణించాలని మేనేజ్ మెంటును కోరారు.

సంఘం అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆర్. టి. సి.కి 21 లక్షల లాభం

జనరల్ మేనేజర్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 18

నిరుడు ఖర్చులు ఎక్కువ కాకుండా, ధరలు పెరగకుండా ఉంటే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఇప్పుడు వచ్చిన 21 లక్షల రూపాయల లాభానికి బదులు 82 లక్షల రూపాయలు లాభం వచ్చి ఉండేదని కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ కె. రామచంద్రారెడ్డి తెలియజేశారు.

గత సెప్టెంబరు నెలవరకు క్రమేణా లాభాలు పెరుగుతూ వచ్చాయి అయితే నగరంలో విద్యార్థుల సమ్మె కారణంగాను రాష్ట్రమంతటా విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు నెలల పాటు కొనసాగిన ఆందోళనలవల్ల ఆర్. టి. సి. కి రాబడి తగ్గిందని రామచంద్రారెడ్డి తెలిపారు.

సమ్మెలు, ప్రదర్శనలవలన 8 లక్షల రూపాయల మేరకు కార్పొరేషన్‌కు నష్టం వాటిల్లినట్టు ఆయన పేర్కొన్నారు.

వాటితోపాటు సిబ్బందికి ఎక్కువ డి. ఏ. ఇవ్వడంవల్లనూ, ఇంధనపరుగూ పెరగడం పెరగటం మూలంగాను కార్పొరేషన్‌కు ఖర్చు పెరిగిందనిఆయన అన్నారు

ప్రమోషన్ల విషయంలో ఎస్.ఇ.టి.ల హక్కుల రక్షణకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

ఎస్.ఇ.టి. లను పౌర సంబంధాల సమాచార శాఖకు ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాతకూడా ప్రమోషన్ల విషయంలో వారికి గల హక్కులను ప్రభుత్వం నిలబెడుతూ వుండాలని కౌన్సిల్ సభ్యులు శ్రీ వి. వి. రాఘవాచారి, శ్రీ కె. ముత్యాలరెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వి.డి.ఓ పదవులకు, ప్రమోషను ఇచ్చే విషయంలో అవధులను పొందడానికై ఎస్.ఇ.టి.లకు గల హక్కులను తోసిపుచ్చే ప్రతిపాదనపై వారి ఆందోళనను వ్యక్తపరచారు. హక్కు పైకి పోవడానికి వి. డి. ఓలుగా ప్రమోటు కావాలనే అవకాశం ఒక్కటేఉందని, ఆ ఉద్యోగాల అవకాశానికి వారిని దూరం చేసినట్లయితే వారికి అన్యాయం చేసినట్లవుతుందని కౌన్సిల్ సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

టిబెట్ స్వదేశానికి పయనం

అలెగ్జాండ్రియా ఆగస్టు 18 రాయిటర్ మధ్యప్రాచ్య సంస్థకు సమీపంలో కుదరగలదనే ఆశాభావంతో ప్రసిడెంటు టిబెట్ నిన్న అర్ధరాత్రి స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు.

మధ్యప్రాచ్యంలోని ప్రస్తుత పరిస్థితికి రాజకీయ పరిష్కారం అవసరమని అరబ్ నాయకులందరూ సుస్థిరంగా ప్రసిడెంట్ టిబెట్ ముందు తయారుచేసిన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

అరబ్ దేశాలలో జరిపిన అమెరికన్ సంప్రదింపులలోను ప్రసిడెంట్ టిబెట్ అరబ్ అగ్రనాయకులతో చర్చలు జరిపారు

ప్రెసిడెంట్ వారితో ఆయన చర్చలు జరిపారు.

నిషేధాజ్ఞలు ధిక్కరించి హాంకాంగ్‌లో చైనీస్ పత్రికల ప్రచురణ

హాంకాంగ్, ఆగస్టు 18 (రాయిటర్)

కోర్టు ఉత్తర్వులద్వారా ప్రచురణను ప్రభుత్వం ఆపివేసిన మూడు కమ్యూనిస్టు పత్రికలు ఉత్తర్వులను ఉల్లంఘించి నేడు సమష్టిగా "ధిక్కార సంచికను" ప్రచురించాయి ఈ పత్రికలు నేడు ఉదయం వీధులలో ఉచితంగా పంచిపెట్టారు.

ఈ పత్రికల ప్రచురణకర్తలు, సంపాదకులను విచారించి వారిని పురికొల్పుతున్నారన్న నేరంపై హాంకాంగ్‌లోని బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టుచేసింది విచారణ జరుగుతున్నంత కాలం పత్రికల ప్రచురణ నిలిపివేయాలని ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను జారీ చేయించింది.

తాలూకా స్థాయి కోర్టుల పునర్వ్యవస్థీకరణకు మంత్రి సమర్థన

హైదరాబాదు, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలలో తాలూకాస్థాయి న్యాయస్థానాల పునర్వ్యవస్థీకరణపై వెనుకటి పోవడమనే ప్రసక్తే లేదని రాష్ట్ర న్యాయ వాణిజ్యశాఖామంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డిన్నిన్న ఇక్కడ విలేకరులకు తెలిపారు

ఈ పునర్వ్యవస్థీకరణ పథకం కింద ప్రస్తుతం తెలంగాణాలో అమలుజరుగుతున్న విధంగానే ఆంధ్రలోని సమీప జిల్లాలలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులను ఏర్పాటుచేశారు. ఈ పథకం సత్వరి వారీగా అమలు జరుగుతున్నది. ఇక గుంటూరు, కడప, చిత్తూరు జిల్లాలలో మాత్రమే ఇది అమలు కావలసిఉన్నది.

అయితే, ఈ పథకంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని తొలగించడానికై హైకోర్టుప్రధాన్యాధికారికి సూచనలను పరిశీలించి అవసరమైనప్పుడు చర్యలు గైకొంటామని ఆయన చెప్పారు.

ఏజెన్సీ ప్రాంతాలలో పరిస్థితిపై పరిశీలనకు రెవిన్యూమంత్రి పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో, ముఖ్యంగా పార్వతీపురంలో అతివాద కమ్యూనిస్టులు వ్యవసాయ కూలీలను రెచ్చగొట్టి అరాచకత్వం కల్పిస్తున్నారని రాజధానీ నగరానికి వార్తలందుతున్నాయి.

భూకామందులు కూలీ బాలాతక్కువగా ఇస్తున్నారని వ్యవసాయ కార్మికులు అంటున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

బహుశా నేడు శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో, ముఖ్యంగా పార్వతీపురంలో అతివాద కమ్యూనిస్టులు వ్యవసాయ కూలీలను రెచ్చగొట్టి అరాచకత్వం కల్పిస్తున్నారని రాజధానీ నగరానికి వార్తలందుతున్నాయి.

భూకామందులు కూలీ బాలాతక్కువగా ఇస్తున్నారని వ్యవసాయ కార్మికులు అంటున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

హరిజనులు, గిరిజనుల ఆర్థిక పరిస్థితి అభివృద్ధికై కార్యక్రమాల కొనసాగింపు

రాజ్యసభలో మంత్రి చవాన్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి.టి.ఐ)

హరిజనులు, గిరిజనుల ఆర్థికాభివృద్ధికై ప్రభుత్వ కార్యక్రమాల పురోగతికి సమీక్షిస్తూ "సాధించినదే స్వల్పం, సాధించవలసిందే అపారం" అని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో అన్నారు.

రివల్లికన్ పార్టీ ప్రభుత్వానికి సమర్పించిన కోర్కెలపట్టి పత్రాన్ని పునస్కరించుకొని ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి 1966లో ఇచ్చిన హామీల అమలు పై సభలో 4 రోజుల పాటు జరిగిన చర్చలలో సభ్యుల ప్రశ్నావరంపరను మంత్రి ఎదుర్కొన వలసి వచ్చింది.

ఆకోర్కెల పత్రం ఎప్పుడూ ప్రభుత్వం దృష్టిలో ఉంటున్నదని శ్రీ బి. కె. గయక్వాడ్‌కు శ్రీ చవాన్ తెలిపారు. పాత జనులు గిరిజనులఆర్థికపరిస్థితుల మెరుగుదల లక్ష్యసాధనకై సాధ్యమైనంతగా కృషి జరుగుతూనే ఉన్నదని శ్రీ చవాన్ అన్నారు.

రివల్లికన్ పార్టీ కోరినట్టుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రాన్ని పార్లమెంటుభవనంలో ఆవిష్కరించడం జరిగిందనీ మిగిలిన కోర్కెల విషయంలో రాష్ట్రప్రభుత్వాలు, తదితర శాఖల సహకారంతో కార్యక్రమాలను కొనసాగిస్తూనేఉంటామని ఆయన అన్నారు.

ఈసమస్యలను ప్రభుత్వం అత్యంతతో పరిశీలిస్తూనే ఉన్నది. ఎప్పటికప్పుడు సాధించిన ఫలితాలను పరిశీలిస్తూ భవిష్యత్కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని సభకు హామీఇస్తున్నాను" అని ఆయన అన్నారు

23వ తేదీన స్వామి దర్శనానికి ప్రధాని తిరుపతి రాక

ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రభూమి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆగస్టు 23వ తేదీనాడు తిరుపతికివచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటారు.

సదీజలాల సమస్యపై ఢిల్లీలో జరిగిన మహారాష్ట్ర, మైసూర్, ఆంధ్ర ముఖ్యమంత్రుల సమావేశంలోపాల్గొని తిరిగివచ్చిన ముఖ్యమంత్రి ప్రధాని మద్రాసును డి కారులో నాగులాపురం మీదుగా తిరుపతికివచ్చి, కాళహస్తి నాయుడుపేట మీదుగా మద్రాసుకు తిరిగి వెడతారని చెప్పారు.

సదీజాలాలపై సగరంలో చర్చలకు ఆహ్వానం

సదీజలాల సమస్యపై సెప్టెంబర్ నెలాఖరులో జరుగనున్న ముఖ్యమంత్రుల చర్చలకు ప్రధానమంత్రికి వీలయ్యే పక్షంలో హైదరాబాదులో ఏర్పాటు చేయాలని తాను ప్రధానిని, మహారాష్ట్ర మైసూర్ ముఖ్యమంత్రులను ఆహ్వానించినట్టు కూడా బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మేయర్ ఎన్నిక

నగర మేయర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి పేరు మీరే నిర్ణయిస్తారా అని ప్రశ్నించగా కార్పొరేటర్లు ఏదోఒకటి నిర్ణయించుకోవాలని, ఎవరో ఒకరు ఎన్నికవక తప్పదని ముఖ్యమంత్రి అన్నారు.

పోలీసులపై చర్యలు

పోలీసుఅధికారులపై దర్యాప్తు జరుగుతున్నదని పోలీసు అధికారుల సస్పెన్షన్ రాజకీయ ప్రయోజనాల కోసం జరుగుతున్నవని నగరంలో పదంతులు వ్యాపించాయని చెప్పగా ఉద్యోగులకు సంబంధించినంత వరకు కాము ఎటువంటి రాజకీయాలను అనుమతించలేనని అన్నారు.

తిరుపతి సంఘటన

తిరుపతిలో ఇటీవల సంభవించిన తొక్కిడి సంఘటనపై మేజిస్ట్రేటు ద్వారా విచారణ జరపించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను ఆదేశించినట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ టెక్నీషియన్ల సమ్మె

హైదరాబాద్, బొంబాయి సర్వీసుల రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి.టి.ఐ)

ఇండియన్ ఎయిర్ లైన్స్ టెక్నీషియన్ల సమ్మెపరిణామంగా ఢిల్లీ నుండి నేడు బయలుదేరవలసిన పెక్కు విమాన సర్వీసులు రద్దుచేసారు.

ఢిల్లీ-హైదరాబాద్ - బెంగళూర్ ఢిల్లీ-బొంబాయి, ఢిల్లీ జాగపూర్ హైదరాబాద్, ఢిల్లీ లక్నో, ఢిల్లీ, కలకత్తా సర్వీసులను రద్దుచేసారు.

పెకింగ్‌లో రష్యా దౌత్య కార్యాలయం ధ్వంసం

బెల్‌గ్రేడ్, ఆగస్టు 18 (రాయిటర్)

పెకింగ్‌లోని సోవియెట్ దౌత్య కార్యాలయం ఆవరణలోనికి నిన్నరాత్రి చైనా ప్రదర్శకులు చాలా పెద్ద సంఖ్యలో ప్రవేశించి, కాన్సులర్ డిపార్ట్‌మెంట్ భవనం తలుపులు, బల్లలు కొట్టి, దానిలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, పైళ్ళకు నిప్పంటించారని యుగోస్లావియా వార్తాసంస్థ తాంజుంగ్ పెకింగ్ నుండి తెలియజేసినది.

పెకింగ్‌లో రష్యా దౌత్య కార్యాలయం ధ్వంసం

బెల్‌గ్రేడ్, ఆగస్టు 18 (రాయిటర్)

పెకింగ్‌లోని సోవియ

రక్షణ సామగ్రుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధన

యుద్ధరంగంలో సాయుధ బలాలకు అవసరాలను సమకూరుస్తూ పోటీపడుతూ. రక్షణ పరికరాలను ఉత్పత్తిచేసే పరిశ్రమలు కీలకమైన పాత్ర వహిస్తాయి. ఈ పరిశ్రమలు యిప్పుడు దేశంలో స్థిరంగా నాటుకుపోయినాయి. వీటిలో ఉత్పత్తి సంవత్సరానికి 150 కోట్ల రూపాయలకు మించింది.

దేశంలోని ఆయుధ కర్మాగారాలు రకరకాలైన ఆయుధ సామగ్రినీ,మందుగుండు సామగ్రినీ, రవాణా శకటాలను ఉత్పత్తిచేస్తాయి.

కొత్తరకపు ఆయుధాలు, పరికరాలు మందుగుండు సామగ్రి వేగంగా ఉత్పత్తి చేయబడుతున్నాయి.

ప్రభుత్వరంగంలో జరుపబడు మంత్రిత్వశాఖ అధ్వర్యం క్రింద వున్న ఆరు సంస్థలలోనూ ఉత్పత్తి పూర్తిగా కొనసాగుతున్నది. విమానాల నిర్మాణం. నౌకల నిర్మాణం, ఎలక్ట్రానిక్ వస్తువులు. మట్టినిమోసేందుకు భారీ పరికరాలు మొదలైన నట్టి వివిధ రకాలైన వస్తువులు వీటిలో తయారౌతాయి.

మద్రాసుకు సమీపంలోవున్న ఆవడిలోని కర్మాగారంలో "వైజయంత" అన్న టాంకులు ప్రస్తుతం తయారౌతున్నాయి. మన సైన్యం తాలూకు ఆయుధ కవచానికి వీటివల్ల సమరితగతి సమకూడగలదు. మధ్యరకపు టాంకులలో ఇవి ఉత్తమమైనవని ఆమోదించడం జరిగింది ఈ దేశంలో తయారు చేయబడుతున్న మొదటి ఫ్రిగేట్ నౌకకు బొంబాయిలోని మెజగన్ డాక్స్‌లో వెన్నుదూలం వేయడం జరిగింది.

రక్షణ స్థావరాలలో రూపొందించబడిన ఇషాపూర్ రైఫిల్, విదేశాలలో తయారౌతున్న ప్రమాణ పూర్వకమైన రైఫిల్‌కు బదులుగానీ, పనిచేసే విషయంలోగానీ, మరే విషయంలో గానీ తీసిపోదు. విజం చెప్పాలంటే, ఇది వాటికంటే అనేక విషయాలలో ఉత్తమమైంది కూడాను. ఇప్పుడు భారీ ఎత్తున ఉత్పత్తి చేయబడుతున్న కార్బైన్ జర్మనీకు పూర్వం వాడుకలో వున్న స్టెన్ గన్ కన్న ఉత్తమమైనది.

ఇటీవల రక్షణ పర్యిసులో ప్రవేశపెట్టబడిన మోర్టార్, సంప్రదాయసిద్ధంగా వస్తున్న ఆయుధాలలో చాలా ఆధునాతనమైందని చెప్పవలసివుంది. ఈ మోర్టార్లు పక్కువదూరం పోగలవు

పర్వత ప్రాంతాలలో వినియోగించుటానికి ఉద్దేశించిన తుపాకులలో మార్క్ రకపు తుపాకిని, కాగా అభివృద్ధి పరచారు. పర్వతప్రాంతాలలో వినియోగించటానికి ఇదిబాగా తగివుంటుంది. ఎక్కువదూరం పోగల తుపాకి ఇది.

ఎలెక్ట్రానిక్ పరిశ్రమ రంగంలో కూడా గొప్ప ప్రగతి సాధించబడింది. సాయుధ బలాలకోసమై కొన్నిరకాల రాడారు పరికరాలతోపాటు, రకరకాలైన ఎలెక్ట్రానిక్ పరికరాలను భారత్ ఎలెక్ట్రానిక్స్ సంస్థలో తయారుచేస్తున్నారు. ఉత్పత్తిని పెంచటానికై ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీ ఒకదాన్ని నూతనంగా యేర్పాటు చేస్తున్నారు.

విమానాల ఉత్పత్తి విషయంలో, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ అనేక మన విజయాలను సాధించింది. హెచ్. ఎస్. 24 శబ్దవేగాధిగామి జెట్ ఫైటర్ విమానం, నాట్ విమానం 1965 లో జరిగిన యుద్ధ చర్యలలో పిటి శక్తి సామర్థ్యాలు రుజువు అయినాయి జెట్ మోస్తరు బరువులు మోయగల రవాణా విమానం హెచ్. ఎస్. 748 హిందుస్థాన్ జెట్ ట్రెయినర్ విమానం కిరణ్ విమానం, కిరణ్ విమానం వాతావరణ పరిశీలనకు వినియోగపడే విమానం మొదలైనవన్నీ, హిందుస్థాన్ ఏరోనాటిక్ సంస్థ సాధించిన విజయాలే.

శబ్ద విమానాలకు అడ్డుగానున్న శబ్ద గోడ్డలగల శబ్దవేగాధిగామి విమానం, ఎం.ఐ. 21, నిర్మాణ కృషిలో తొలి దశ కార్యక్రమాలపాలు నిర్వహణకు నాసిక్‌లో యేర్పాటు జరిగాయి. దేశంలోని దిగుమతి తగ్గుటకు సేవాపరికరాలతో విమానాన్ని యేర్పాటుచేయడం ఈ పరిధిలోకు వస్తుంది. 1966-67లో భారత విమాన రవాణికి కొన్ని విమానాలను అందచేయడం జరిగింది. ఇప్పుడు రెండో దశకు యేర్పాటు జరుగుతున్నాయి

ఉన్నత ప్రదేశాలలో వినియోగించటానికి అనువైన ప్రత్యేక రకపు హెలికాప్టర్ విమానాన్ని కూడా, ఫ్రాన్స్ సహకారంతో ఉత్పత్తి చేస్తున్నారు.

విజ్ఞానశాస్త్రం, టెక్నాలజీ రంగాలలో త్వరత్వరగా అభివృద్ధులు కొనసాగుతుండటం హిమాలయాలలోరక్షణ బాధ్యతలు నిర్వహించడంలో వివిధ రకాలైనసమస్యలుఉత్పన్నమౌతూండటంతో రక్షణ విజ్ఞానవ్యవస్థను పటిష్టంచేయడం జరిగింది. దేశంలో రక్షణశాఖకు చెందిన పరిశోధనశాలలో సుమారు 150 మంది శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు. ఈ ఉన్నతప్రదేశాలలో సైనికులు ఉపయోగించటానికిగాను ఈశాస్త్రజ్ఞులు రకరకాలైన పరికరాలను, ఆయుధాలను అభివృద్ధిపరచారు.

రక్షణపరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించినపుడే సక్రమమైన రక్షణ విధానాన్ని రూపొందించటానికి వీలౌతుంది. దీన్ని సాధించేదుకే శాస్త్రవేత్తలు సాంకేతిక నిపుణులు, ఆయుధ కర్మాగారాలలోని కార్మికులు అందరూ నిరంతరము కృషిచేస్తున్నారు.

మద్రాసులో చక్కెర వేజ్‌బోర్డు సమావేశాలు

హైదరాబాద్, ఆగస్టు 18

మద్రాసు రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచేరిలోని చక్కెర పరిశ్రమలకు చెందిన పనివారల వేతనాల స్థితిగతులపై సంప్రదించిన ప్రాంతీయ సమస్యలను గూర్చి చక్కెర పరిశ్రమపై కేంద్ర వేతనాల బోర్డు 1967 ఆగస్టు 25, 26 తేదీలలో మద్రాసులో సమావేశమై పరిశీలిస్తుంది. ఈ సమావేశం ఆగస్టు 25 న రాజాజీ హాలులో ఉదయం తొమ్మిదిగంటలకు హాజరుకమై మధ్యాహ్నం కొనసాగుతుంది.

చక్కెర పరిశ్రమలో వేతనాల స్వరూపాన్నిగూర్చి మళ్ళీ పరిశీలించే నిమిత్తం 1965 నవంబరులో రెండవ వేతనాల సంఘాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరం దీనికి అధ్యక్షుడుగాను, యజమానుల తరఫున శ్రీ ఆర్. వి. కెవిటియా, శ్రీ వి. వై. రమణ గారలు కార్మికుల తరఫున శ్రీ కాశీనాథ పాండే ఎం. పి, శ్రీ ప్రజకిషోర్ శాస్త్రి గారలు సభ్యులుగా వున్నారు. వీరుగాక ఆర్. ఎస్. పంజహారీ, ఎం. పి, ప్రొఫెసర్ ఆర్. బాలకృష్ణగారలు స్వతంత్ర సభ్యులుగా వున్నారు. ఈ సమస్యకు సంబంధించిన ప్రశ్నావళిని ఈ బోర్డు 1966 జూన్‌లో పంపిణీ చేసింది. దీనికి అనేకమంది వద్దనుండి మెమొరాండములు, సమాధానాలు అందాయి.

ఈ సంఘం యింతకు ముందరి సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు, కేంద్రయాజమానుల సంఘాల ప్రతినిధులు విన్నపాలను ఆలకించింది. ఇందులో లక్నో, చండీగఢ్, కొత్తఢిల్లీ పూనా బెంగుళూరులలో యిది సమావేశమైంది. ప్రస్తుతం యిది మద్రాసులో ఆగస్టు 25, 26 లలో జరిపే సమావేశాలలో మద్రాసురాష్ట్రం, కేంద్ర పాలిత మైన పాండిచేరిలకు సంబంధించిన చక్కెర పరిశ్రమదారుల ప్రాంతీయ సమస్యలను వారి ప్రతినిధులు ముఖతహా విడుతుంది.

చొప్పదండి గ్రామ యువజన మండలి ఎన్నికలు

చొప్పదండి ఆగస్టు 18

చొప్పదండి గ్రామంలోని జాతీయ యువజన మండలి ఎన్నికలు ఇటీవల పి. రాజేశం అధ్యక్షతన జరిగినవి. ఈ క్రింది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ యం. వెంకటస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ కె. హన్మంతరెడ్డి, కార్యదర్శి శ్రీ పి. రాజేశం, సంయుక్త కార్యదర్శి శ్రీ వి. సాంబయ్య కోశాధికారి శ్రీ యం. లక్ష్మయ్య.

కార్యనిర్వాహక సభ్యులు:ఎ.ముత్యంరాజు, ఎ. ప్రకాశం. టి. లింగారెడ్డి యస్. మల్లారెడ్డి, యన్. శంకరయ్య. కె.రామన్న. కె.వెంకటాజం, కె.రామస్వామి,ఎస్.రామయ్య. ఎ.కొండయ్య. ఎ. నర్సయ్య.

మాల్టాలో 15వేలమందికి ఉద్యోగ సౌకర్యాలు

లండన్ ఆగస్టు 18

మాల్టాను బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించే పక్షంలో యేర్పడే సమస్యల పరిష్కారానికి బదులుగా వచ్చే అయిదు సంవత్సరాలలో 15,000 కొత్త ఉద్యోగాలను సృష్టి చేయడంలో మాల్టా ప్రభుత్వానికి సహాయపడ ఏర్పాట్లు లండన్‌లో ప్రకటితమైనవి. లార్డ్ రోజెన్స్ అధ్యక్షతన నియుక్తమైన సంఘం యీ సిఫార్సులు చేసింది.

చరిత్రాది శాస్త్ర పరిశోధన నిమిత్తం ఫెలోషిప్పులు

176 మంది అభ్యర్థుల ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 18

1967-68 లో హ్యూమానిటీస్ (మానవ శాస్త్రం, వైజ్ఞానిక శాస్త్రాలతోనవా చరిత్రాది శాస్త్రాలలో ఉన్న అధ్యయనం. పరిశోధన కొనసాగించడానికి వీలుకల్గించేందుకు ఫెలోషిప్పులు ఇచ్చే నిమిత్తం విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం 176 మంది అభ్యర్థులను ఎన్నికచేసింది. వీరిలో 40 మందికి సీనియర్ ఫెలోషిప్పులు.136 జూనియర్ ఫెలోషిప్పులు ఇస్తారు. అభ్యర్థులకు సీనియర్ ఫెలోషిప్పుల క్రింద నెలకు రూ. 500 లు, జూనియర్ ఫెలోషిప్పుల క్రింద నెలకు రూ. 300 లు ఇవ్వడం జరుగుతుంది.

ఇలా ఫెలోషిప్పుల నిమిత్తం ఎన్నిక అయిన వారిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఎల్. చక్రధరరావు, డాక్టర్ పి. వెంకటేశ్వర్లు, వెంకయ్యనాయుడు, కుమారి ఆంధ్ర కులయవానిని కుమారి విల్లలమ్మర్ లీల, శ్రీ జి. ఆర్. రెడ్డయ్య రావు శ్రీ ఎ. సీతారామస్వామి, శ్రీ పి. ఎస్. మూర్తి, శ్రీమతి సి. కళావతి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ శ్రీమతి సయీమున్నిసా, శ్రీ వి. రామమూర్తి శ్రీ వి. రాజగోపాల్ కూడా ఉన్నారు

నిజామాబాద్ వర్తక సంఘ సమావేశం

నిజామాబాద్, ఆగస్టు 18

నిజామాబాదుమర్చెంట్సు అసోసియేషన్ కార్యవర్గసమావేశముఅధ్యక్షులు శ్రీ పచ్చుభాయి అధ్యక్షతన గత బుధవారం నాడు జరిగింది.మొక్కజొన్నల వ్యాపారమునందలి (కొనడము మరియు అమ్మడము) ప్రభుత్వము సహకార సంఘాలకే బదలాయించినందులకు వర్తక సంఘం సరసన తెలిసింది. సహకార సంఘాలకు గుత్త వ్యాపారము యివ్వటము వలన మొక్కజొన్నలను పండించు రైతులకు గూడా సరియైన ధరలు దొరకడటము లేదని. దీనివల్ల వ్యాపారులకు మరియు రైతులకు చాలా నష్టము జరుగుతున్నదని,యిందువిషయమైఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్, మరియు పౌరసాయ శాఖామాత్యులతో చర్చ వారం హైదరాబాదులో కలసి. చర్చించవలెననికూడా సమావేశముతీర్మానించింది. (స్వ. వి)

కరెంటుతోనడిచేకార్లు

న్యూయార్క్, ఆగస్టు 18

అమెరికాలో ఇప్పుడు కరెంటుతో నడిచే కార్లూ, లారీలు తయారుచేస్తున్నారు. ఇందువల్ల రెండు ఉపయోగాలున్నాయంటున్నారు. పెట్రోలుఖర్చు తగ్గడం ఒకటి. విరామంలేకుండా వీధుల వెంబడితిరుగుతుంటే కార్ల ఎగ్జాస్ట్ గొట్టాలలో నుంచి వెలువడే పొగలతో నగరంలో గాలి కలుషం కాకుండా నివారించటం మరొక ఉపయోగం

గంటకు 25 మైళ్ళవేగంతో 50 మైళ్ళ వరకు, నిరుకును చేరవేయగల లారీని కరెంటుతో నడిచే దానిని నిర్మించారు.

ఇద్దరు కూర్చుని ప్రయాణం చేయదగిన చిన్నకారు ఒకటి నిర్మించారు. ఈ రెండు కరెంటుతో నడుస్తాయి.

ఈ కరెంటు లారీని "మార్కెట్" అంటున్నారు. దీనిని కాలిఫోర్నియా రాష్ట్రంలో రోడ్ ఐలెండ్ నగరంలో ఉన్న వెస్టింగ్ హౌస్ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలో నిర్మించారు. వీటిని ఇప్పుడు కొన్నుతున్న అమ్మకానికి సయారు చేస్తున్నారు.

అయితే ఈ కారుగాని లారీగాని పరిమాణాలలోనూ, వేగంలో గాని, పార్కింగ్‌లోగాని పనిచేసే విషయంలో గాని పరిమాణాలు వాటితో పోటీచేయలేని మాట నిజమే. అయితే వీటిని నిర్మించటంలో ఉద్దేశం కూడా వాటి మీద పోటీ పడాలనికాదు.

ఈ "మార్కెట్" లారీని "నగరాలలో స్వల్ప దూరాలకు సరుకురవాణా కార్యక్రమం కల్పించే ఉద్దేశంతో రూపొందించి నిర్మించటం జరిగింది" అని వెస్టింగ్ హౌస్ సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇది పరిశీలనలో ఈ కంపెనీవారు కరెంటుతో నడిచే గాల్ఫ్ శకటాలలో కొన్ని మార్పులుచేసి ఇందుకు ఉపయోగపడేలా తయారు చేశారు. ఈ రకం శకటాలు దక్షిణ కాలిఫోర్నియాలో ఉపయోగిస్తున్నారు.

ఈ లారీకి ఆరుహోల్టుల సీసం-తుప్పు నాగం బ్యాటరీలు ఒకడజను అమర్చారు జాగ్రత్తగా వాడుకొంటే ఇవి రెండు మూడేళ్లు" పనిచేస్తాయి. అని వెస్టింగ్ హౌస్ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ బ్యాటరీలలో విద్యుచ్ఛక్తి ఉడిగిపోయినప్పుడు వీటిని మళ్ళీ చార్జి చేయటం తేలిక. ఒక వైరుతో మామూలు ఇంటిలో ఒక ప్లగ్‌కి కలిపితే అవే చార్జి అవుతాయి. ఈ బ్యాటరీల బరువు 800 పౌనులు ఉంటాయి. అంటే మొత్తం లారీ బరువులో సగం చాలా ఇవి ఉంటాయి. లారీల బరువు 1780 పౌనులుంటుంది.

అంతర్జాతీయ ప్రాచ్య విజ్ఞాన పండితుల మహాసభ

ఆన్‌అర్బర్ (మిషిగన్), ఆగస్టు 18

అంతర్జాతీయ ప్రాచ్య విజ్ఞానవేత్తల (ఓరియంటలిస్టుల)మహాసభఅమెరికాలో ఆన్‌అర్బర్ (మిషిగన్) నగరంలో ఆగస్టు 18న ప్రారంభమైంది. ఇదివరకు 28 దేశాల పండితులూ, ఈ మహాసభలో పాల్గొంటున్నారు.

ఈ మహాసభకు భారతదేశం నుంచి వెళ్ళిన వారిలో మదురై విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. వి. మీనాక్షి సుందరన్ తమిళ పరిశోధన అంతర్జాతీయ సంఘం ప్రాంతీయ కార్యదర్శి శ్రీ వి. సుబ్బయ్య (మద్రాసు) కేరళవిశ్వవిద్యాలయంలో తమిళభాషా శాఖ అధిపతి డాక్టర్ వి.ఐ. సుబ్రమణ్యం కూడా ఉన్నారు.

మిషిగన్ యూనివర్శిటీ అధ్యక్షులు హార్లాన్ హాచర్ ప్రారంభ సమావేశంలో ప్రతినిధులకు స్వాగతం పలికారు. 1873లో ఈ అంతర్జాతీయ ప్రాచ్యపండిత మహాసభ పారిస్ లో ఏర్పాటయింది. ఈ మహాసభ అమెరికా (యునైటెడ్ స్టేట్స్)లో జరగటం ఇదే మొదటిసారి.

ఈ యేడు 100వ వార్షికోత్సవం జరుపుకొంటున్న మిషిగన్ యూనివర్శిటీలో ఈ మహాసభ జరుగుతున్నది.

ఈ మహాసభలో 1800 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు,వీరిలో చాలామంది ప్రారంభ సమావేశానికి పచ్చారు వివిధ దేశాల పండితుల అలవాట్లకు ఆచారాలకు అనుగుణంగా ఇక్కడవీరికి భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

పది ప్రధాన అంశాలమీద ఈ మహాసభలో చర్చలు జరుగుతాయి. ప్రాచీన సమీప ప్రాచ్య విజ్ఞానం, సమీపప్రాచ్యం, ఇస్లాం, ప్రపంచం, ప్రాచీన కాలంలో దక్షిణాసియా. నేటి దక్షిణాసియా, ఆగ్నేయాసియా, పాలీన చైనా, ఆధునిక చైనా, జపాన్, కొరియా మధ్య ఆసియా, అల్టాయిక్ విజ్ఞానం అనే విషయాల మీద ఈ చర్చలు జరిగాయి.

ఈ మహాసభ సందర్భంలో జరిగే విద్వాద్గోష్ఠులలోను కూడా ఈ ప్రతినిధులు పాల్గొన్నారు. టిబెట్ సమాజం ఇస్లామ్ విజ్ఞాన శాస్త్రీయ పరిశోధనల అంతర్జాతీయ సంఘం పంటి వారి గోష్ఠులు ఏర్పాటు చేశారు.

పరీక్షల పద్ధతి సంస్కరణకు నగరంలో శిక్షణ తరగతులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

విద్యారంగంలో పరీక్షల పద్ధతిలో ప్రధానమైన కొన్ని మార్పులు కొనితీసుకొనటానికి సంబంధించి విద్యావేత్తలు అధ్యాపకులు అత్యంత శ్రద్ధతో కృషి చేస్తున్నారు.

ప్రశ్న పత్రాలు తయారుచేసే వారికోసం ఇక్కడ ఏర్పాటైన పదిరోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవ సమావేశంలో పై విషయం వ్యక్తమైనది. కైరతాబాద్ లోనివిద్యావిషయక పరిశోధన, శిక్షణా సంస్థలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

విద్యావిషయక పరిశోధనలకు సంబంధించిన జాతీయ మండలి అధ్వర్యంలో ఏర్పాటైన ఈ శిక్షణా కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ప్రారంభోత్సవం జరిపారు. ఈ కోర్సుకు సుమారు 60మంది హాజరు పరుస్తున్నారు.

పరీక్షల పద్ధతి సంస్కరణలో ఈ కోర్సుకు చాలా ప్రాముఖ్యం కలదనీ, ప్రస్తుతం అమలులో ఉన్న పరీక్షల పద్ధతిలో కొన్నిలోపాలు ఉన్నాయనే విషయం మనకు తెలిసినప్పటికీ, వాటిని సవ్యపాటుచేయడం సాధ్యం కావడం లేదని శ్రీ రాఘవులు అన్నారు. ఈ విషయంలో ప్రయత్నాలు ప్రారంభమైనందుకు తనకు ఆనందంగా ఉన్నదని చెప్పారు.

జాతీయ మండలిలో పాఠ్యప్రణాళిక పరిశీలన ప్రణాళిక విభాగం ప్రధానాధికారి డాక్టర్ యస్. వి. మిత్రా తన ప్రసంగంలో ఈ కోర్సు ప్రాముఖ్యాన్ని వివరించారు. పరీక్షా పద్ధతి సంస్కరణ నుంచి 12 రాష్ట్రాలు అత్యంత శ్రద్ధచూపుతున్నాయనీ ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ గత పదహేనేళ్ళ సంవత్సరాల కాలంలో ప్రశంసనీయమైన కృషిచేసినదని డాక్టర్ మిత్రా చెప్పారు.

ప్రశ్నపత్రాలు తయారుచేసేవారి కోసం గత సంవత్సరం నిర్వహించిన సర్వే మాసు తరఫున అసూయార్హమైన సిఫారసులు చేశారనీ. ప్రశ్నాపత్రాల సన్నగిలో మార్పులు ప్రవేశపెట్టదలచిన వారిని ఆ సిఫారసులు సహాయకారిగా ఉపయోగపడుతున్నవని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ యల్. చిన్నయ్య చెప్పారు.

విద్యావిషయిక పరిశోధన, శిక్షణ వ్యవహారాల రాష్ట్రమంత్రి డైరెక్టర్ డాక్టర్ సి. వి. రావు సదస్సుకు సమర్పించి చేసారు.

పారిశ్రామిక రక్షణ చట్టం ఏర్పాటుకు బిల్లు

రాజ్యసభ పరిశీలన పూర్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (యు.ఎన్.ఐ)

కొన్ని పారిశ్రామికసంస్థల రక్షణకై ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన బిల్లును జాయింట్ సెలక్ట్ కమిటీ సంపాదనతో లోక్‌సభ అభిప్రాయంతో రాజ్యసభ నేడు పరిశీలించింది.

గని దీపానికి బదులు కొత్త పరికరం

లండన్, ఆగస్టు 18

గనులలో మీథేన్ వాయువు ఎంత చేరినదీ తెలుసుకొనడానికి బ్రిటిష్ గనులలో ఒకరకం లాంతరును 150సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ వాయువు ఎంత చేరినదీ జానంతటపెలియయజేసే కొత్త ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఇంగ్లిష్ ఎలక్ట్రిక్ కంపెనీ ఇప్పుడు తయారు చేసినది. ఇకముందు గనిలాంతరును ఉపయోగించవలసిన అవసరం ముండదు.

ఇంతకాలంగా హాడుకలో ఉన్న లాంతరు "ఒక మంట"మీద ఆధారపడి పనిచేస్తుంది. జ్వాలలు ప్రజ్వరిల్లి ప్రమాదానికి ముందు ఈమంట పైభాగంలో నీలిరంగు టోపీ కనిపిస్తుంది. అదంతా అవసరం లేకుండా ప్రమాదం సంభవించే పరిస్థితి యేర్పడినప్పుడుఈతోపరికరం దానంతటదే వెలుగుతుంది. వెంటనేవిద్యుచ్ఛక్తి సర్క్యూట్ బ్రేకర్ చేసి, గనిలోనుంచి మనుషులు బయటికి రావాలి.

వేదాన్తవర్ధినీ సంస్కృత కళాశాల ఎన్నికలు

హైదరాబాదు ఆగస్టు 18

సీతారాంబాగ్‌లోని శ్రీవేదాన్తవర్ధనీ సంస్కృత కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగినవి. నూతన సంవత్సర కార్యవర్గసభ్యులుగా క్రింద పేర్కొన్నవారు ఎన్నికైనారు.

యం. లక్ష్మణాచార్యులు అధ్యక్షులుగాను యం. మధుసూదనాచార్యులు ఉపాధ్యక్షులుగాను, యం. వి. శాస్త్రి కార్యదర్శిగాను, యం. సత్యం ఉపకార్యదర్శిగాను ఎస్. వి. రంగభట్టర్ ప్రధాన కార్యదర్శిగాను. పి. అరవిందరెడ్డి ఆటల కార్యదర్శిగాను. డి. నరసింహమూర్తి, సాంస్కృతిక కార్యదర్శిగాను కె. మనోహర్, టి. సుధాకర్, ఎమ్. అనంతాచారి, వి. హన్మాన్. ఎ. వేణు, ఎస్. తిర్మలాచారి ఎమ్. మోహనాచారి, సభ్యులుగాను ఎన్నికైనారు.

15 లక్షల మందిని చేరవేసిన విమానాలు

లండన్, ఆగస్టు 18

బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్వేస్ కార్పొరేషన్ శాఖకు విమానాలలో ముందెన్నడూ ఎరుగనంత ఎక్కువమంది-15 లక్షల మంది-కిందటి సంవత్సరం ప్రయాణం చేశారు. 2,89,00,000 పౌనులు లాభం వచ్చినది. ఈకార్పొరేషన్‌కు ఇంత ఎక్కువ లాభం యింతకు ముందెన్నడూ రాలేదు. ఈకార్పొరేషన్ శాఖకు విమానాలలో చేరవేసిన సరకులుకూడా ఎక్కువైనవి.

ఆదాయం 1,20,00,000 పౌనులు పెరిగి 13,73,92,000పౌనులు అయినది, అనగా కార్పొరేషన్ 19,000 మంది ఉద్యోగులలో సగటున ఒక్కొక్కరు 7,167పౌనులు సంపాదించినట్లయినది. విదేశీ ప్రయాణం సుమారు 9,10,00,000 పౌనులు వచ్చినది.

రష్యాలో గాలిబ్ శత వర్ధంతి

మాస్కో, ఆగస్టు 18

ప్రఖ్యాత భారతీయ కవి అయిన మీర్జాగాలిబ్ శతవర్ధంతి 1969 ఫిబ్రవరి 14వ తేదీన సోవియట్ యూనియన్ అంతటా జరుపబడుతుంది. సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు ప్రాచ్య పరిశోధన సంస్థలాయూరు ప్రాచ్య సాహిత్య శాఖవారు అందుకు సన్నాహాలను అప్పుడే ప్రారంభించారు.

ఆ శత వర్ధంతి సందర్భంగా గాలిబ్ రచనల సంపుటి, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో ఆయన రచించిన పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురించబడతాయి. వాటికి రష్యన్ భాషానువాదాలు ప్రచురించబడతాయి. (రాయిటర్)

రామారెడ్డి పంచాయతీ సమితి సమావేశం

నిజామాబాదు, ఆగస్టు 18

రామారెడ్డి పంచాయతీ సమితి సమావేశం యిటీవల సమితి అధ్యక్షులు శ్రీ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. మంచినీటి బావుల ప్రత్యేకతలు, విద్యుదీకరణ పాయువు ఉద్యోగ ప్రగతి, గ్రామాలలో ప్రాథమిక విద్య కార్యక్రమాలను గూర్చి సమావేశం చర్చించింది. యీ సమావేశానికి జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా పంచాయతీ అధికారి హాజరై మాట్లాడారు.

పరిశ్రమల రక్షణ

మధ్యప్రదేశ్ పంచాయతీ సమితి సమావేశముకూడా యిటీవలనే సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్ర అధ్యక్షతన జరిగింది. మంచినీటి బావుల ప్రత్యేకతలు, విద్యుదీకరణ పాయువు ఉద్యోగ ప్రగతి, గ్రామాలలో ప్రాథమిక విద్య కార్యక్రమాలను గూర్చి సమావేశం చర్చించింది. యీ సమావేశానికి జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా పంచాయతీ అధికారి హాజరై మాట్లాడారు.

దేశంలో వరదల వల్ల 4కోట్ల ఆస్తి నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

గత రెండు మాసాలలో సుమారు 17.6 లక్షల ఎకరాల విస్తీర్ణంగల ప్రాంతానికి వరదదెబ్బ తగిలింది. ఇందులో 2.7 లక్షల ఎకరాల విస్తీర్ణంకల ప్రాంతం వ్యవసాయంక్రిందపున్నది. వరదల మూలంగా, మూడుకోట్ల 97 లక్షల రూపాయలు విలువచేసే పంటలు ఇంట్లు. ఇతర నిర్మాణాలు నష్టమయ్యాయి. ప్రారంభ దర్యాప్తులను బట్టి ఈ వివరాలు తెలియవచ్చాయి. అస్సామ్, బీహార్, ఉత్తర బెంగాలులలో కొన్ని ప్రాంతాలలో వరదల మూలంగా జీవనష్టం కలిగింది. కచ్ ప్రాంతం, అహమ్మదాబాద్‌నగరం, మధ్యప్రదేశ్‌లో రాయపూర్ జిల్లాలోని మహానంది నదీ పరీవాహప్రాంతం, రాజస్థాన్‌లో జూన్‌గర ప్రాంతం, మహారాష్ట్రలో పూనా నగరం ప్రాంతాలలో వరద దెబ్బతగిలి జి.డి. వరదలవలన కొంతనష్టం కలిగిందని హర్యానా, ఉత్తరప్రదేశ్, నైనీతాల్‌ముంచి ఢిల్లీ, త్రిపురా కేంద్రపాలిత ప్రాంతాలనుంచికూడా వార్తలు అందాయి.

ఆంధ్రప్రదేశ్‌లో జూలై నెల చివరి వారంలో గోదావరికి వరదలు ఉధృతంగా హైదరాబాద్-కరీంనగర్-చాందాలోర్డు నీటిలో మునిగిపోయింది. జూలై 25 నుంచి 27వ తేదీవరకు ఈ రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. ఆగస్టు నెల మొదటివారంలో కృష్ణా నదికికూడా వరదలు వచ్చాయని వార్తలు అందాయి. కాని అవన్నీ మూలంగా ఎటువంటినష్టం కలుగలేదు.

ప్లానింగ్ కమిషన్ కార్యదర్శిగా శ్రీ పాండే పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ప్రణాళిక సంఘ కార్యదర్శిగా శ్రీ పి. డి. పాండే నిన్న పదవీస్వీకారం చేశారు.

ఇండియన్ సివిల్ సర్వీసుకు చెందిన శ్రీ పాండే ఇటీవలదాకా కేంద్రంలో కమిషనర్ జనరల్, ప్రధానాధికారి పదవులను నిర్వహించారు. ఆ పదవులకు శ్రీ, ఎం. పి. జోషి స్థానాన్ని ఆయన [illegible]

కావలెను

కిరువత్సిన్ ఎడేళ్లల్లో రాజ్‌దూత్ మోటార్ సైకిల్స్, బాజా, స్కూటర్లు అమ్మడానికి. సేల్స్/సర్వీసు, డీలర్లు కావలెను. లోకల్ ప్రదేశాన్ని పేర్కొంటూ పిరుతోరే ప్రదేశాలను పరిశీలో చూపుతూ 10రోజుల్లోపు పోస్టుబాక్స్ నెం 1520 సికింద్రాబాదు-3కు వ్రాయండి.

1. కంట్రోల్మెంట్ — ఎ
2. జార్ నాగా — బి
3. ముషీరాబాద్ — సి
4. గౌలిగూడ — డి
5. దిల్సుఖ్‌నగర్ — ఇ
6. సిదూర్ నగర్ — ఎఫ్
7. చాంద్రాయణగుట్ట — జి
8. రాజేంద్రనగర్ — హెచ్
9. గోల్కొండ — ఐ
10. సైఫాబాద్ — జె
11. నసత్‌నగర్ — కె
12. గంగవరం — ఎల్

(రామచంద్రాపురం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హైద్రాబాద్ కలెక్టర్ కార్యాలయము

ప్రకటన

హైద్రాబాదు ఉత్తర-దక్షిణ జిల్లాలలోని పల్లె, దేశియసారాయి, దేశీ చుట్ట స్పిరిటు సరఫరాలు, వికారాబాదు, అందూరులోని విదేశీసారాయి దుకాణములున్ను 1967-68 సంవత్సరమునకు చెందిన బహిరంగ వేలములు ఆగస్టు 24,25,26, తేదీలలో జిల్లా హైద్రాబాదులో జరుగును.

పాలీ టిక్కెట్లు 1967 ఆగస్టు 16వ తేదీకుండ ఆగస్టు 24వ తేదీ మ॥ 12-00 గంటల వరకు అందుకు నిండ్రించిన ఎక్సైజ్ సూపరింటెండెంటు కార్యాలయములలో జారీచేయబడును.

పాటుదారులు ఈ దిగువ నమోదుదారు కార్యాలయములకు నుండి అవసరమైన సమాచారమును పొందవచ్చును, మరియు వారు నిబంధనల ప్రకారము పూర్తిచేయవలసిన పనులన్నియు పూర్తిచేసి ముందుగా హాలీ టిక్కట్లు పొందవలయునని కోరబడుచున్నారు.

అసిస్టెంట్ కలెక్టర్ (ఎక్సైజు) హైద్రాబాదు జిల్లా

అసిస్టెంట్ కలెక

వాణిజ్యభూమి

10 కోట్లరూపాయిల మేరకు రాష్ట్ర ప్రభుత్వ కొత్త రుణం

వచ్చే నెలనుండి సేకరణ ప్రారంభం కానున్నట్టు అధికార ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 18

10 కోట్ల రూపాయిల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 3/4 శాతం (1979) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రుణాన్ని ఒకటి ప్రకటించింది. జారీచేయబడిన ధర ప్రతి 100 రూపాయిలకు 97 రూపాయిలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికలుగవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన పెట్టుబడి అభివృద్ధి పథకాల నిమిత్తం ఈ రుణం మొత్తాన్ని వినియోగించడం జరుగుతుంది.

సెప్టెంబరు ఒకటవ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఈ రుణ సేకరణ కొనసాగుతుంది. చెల్లింపులు చెక్కుల ద్వారాగాని, రొక్కం రూపంలోగాని, 4 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం (1967) కు సంబంధించిన సెక్యూరిటీల రూపంలోని చేయవచ్చును. ప్రకటించబడిన రుణం మొత్తం (10 కోట్ల రూపాయిలు) సేకరణ పూర్తిగానే నోటిసు లేకుండా నిలిపివేయడం జరగవచ్చు. ఏమైనప్పటికీ గడువు తేదీ (9వ తేదీ సెప్టెంబరు) నాడు విధిగా నిలిపివేయడం జరుగుతుంది. రుణం మొత్తం 10 కోట్ల రూపాయిలకంటె పది శాతం వరకు హెచ్చుగా సేకరణ జరగడం సంభవిస్తే తట్టి అధిక మొత్తాన్ని స్వీకరించేహక్కు ప్రభుత్వానికుంటుంది. ఈ రుణం కాల పరిమితి సెప్టెంబరు ఒకటవ తేదీనుండి 12 సంవత్సరాలు 1979వ సంవత్సరం సెప్టెంబరు ఒకటవ తేదీనాడు తీర్చివేయబడుతుంది.

మొత్తంమీద 15 రాష్ట్రప్రభుత్వాలు 114 కోట్ల 75 లక్షల రూపాయల మేరకు కొత్త రుణాలు ప్రకటించాయి. ఈ కొత్త రుణాలలోనన్నీకూడా 12 సంవత్సరాల తరువాత 5 3/4 శాతం వడ్డీతో తిరిగి చెల్లించబడతాయి.

ఈ కొత్త రుణాల వివరాలు:- (కొత్తగా కెట్టలోని అంకెలు జారీచేయబడిన ధరలశాతం) (రుణం మొత్తం కోట్ల రూపాయిలలో).

ఆంధ్రప్రదేశ్ 10 (97), అస్సామ్ 2.50 (97), బిహార్ 5 (97); గుజరాత్ 10 (99); హర్యానా 2.75 (97) కేరళ 4.50 (97); మధ్యప్రదేశ్ 5.50 (97); మద్రాస్ 17 (98); మహారాష్ట్ర 20 (99); మైసూరు 1.50 (97), ఒరిస్సా 4 (97); పంజాబ్ 3 (97) రాజస్థాన్ 4 (97) ఉత్తరప్రదేశ్ 12 (98) పశ్చిమబెంగాల్ 3 (98).

ఈ కొత్త రుణాలకై దరఖాస్తులు బెంగుళూరు, బొంబాయి, (ఫోర్ట్, బైక్‌ల), కలకత్తా, కాన్పూర్, మద్రాస్, నాగపూర్, న్యూఢిల్లీలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖా కార్యాలయాలలోనూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు వాటి అనుబంధ బ్యాంకులలోనూ, ప్రభుత్వ ట్రెజరీ, సబ్ ట్రెజరీలలోనూ స్వీకరించబడతాయి.

అన్ని రుణాలూ కూడా సెప్టెంబరు ఒకటవ తేదీనాడు ప్రారంభమై 9వ తేదీనాడు ముగుస్తాయి.

నగర మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 18

రెడీ ధరలు:-

ఆముదాలు 126-00
ఆముదం 27-00
వేరుసెనగ 125-00
వేరుసెనగనూనె 21-50
వేరుసెనగపిట్టు 40-00

నగర స్టాక్ మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 18

గత కొద్దిరోజులుగా నిస్తేజంగా ఉన్న నగరస్టాక్‌మార్కెట్‌లో నేడు స్వల్పంగా వ్యాపారం జరిగింది.

ప్రిఫరెన్స్ వాటాల జాబితాలోని నిజామ్‌సుగర్స్ వాటాలలో 13-25 వద్దనే వ్యాపారం జరగగా ఆంధ్రప్రదేశ్ పణం 4 1/4 శాతం (1972) 81-50 వద్ద చేర్కొనబడింది.

మిగిలినఅన్నికంపెనీల వాటాలధరలు క్రిందటి ముగింపుధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపుధరలు
(ఆగస్టు 18)

ఆర్డినరీ వాటాలజాబితా:-

చెక్‌స్టయిల్స్:- ఆలమ్ జాహి 40-00, డి. సి. ఆర్. 50-00, ఎమ్. ఎస్. కె. 1-00) నిర్‌సిల్క్ 7-12, ఉస్మాన్ షాహి 25-00. సూర్యలక్ష్మి కాటన్ 10-00, ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 50-00, నగార్జున టెక్‌స్టయిల్స్ 100-00, తెలంగాణా జూట్ స్పిన్నింగ్ 10-00, ఆంధ్రా కాటన్ 100-, మచిలీపట్నం స్పిన్నింగ్ 25-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ 10-00, కెమికల్ ఫిక్సెట్ లైజర్స్ 6-37, బయోకెమికల్స్ అండ్ సింథెటిక్స్ 3-10. కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 9-12. హిందుస్తాన్ పోలిమర్స్ 100-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-25 ఆంధ్రప్రదేశ్ పేపర్ 100-00.

సుగర్స్:- నిజామ్ సుగర్ 59-66 ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-25. మోటెక్స్ ఇండియా 10-00 ఆంధ్రా ఫౌండ్రి 10-00.

మిశ్రమ జాబితా:- సింగరేణి కాలరీస్ 8-40, వరదరాజులు 20-50 తుంగభద్ర ఇండస్ట్రీస్ 12-08 హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75. ఆల్సెస్టాస్ సిమెంట్ 28-00, ఇండియన్ డిటో వేటర్స్ 108-08, ఆటోఫిన్ లిమిటెడ్ 45-00, శ్రీరామ్ రిఫ్రిజిరేషన్ 10-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:- టెక్‌స్టయిల్స్ సిర్ సిల్క్ 6 శాతం 125-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5 శాతం నూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.9 శాతం 100-00, వెస్టర్న్ టెక్‌స్టయిల్స్ 9.5 శాతం 100-00. ఆంధ్రా కాటన్ 9.5 శాతం 100-00. మదనపల్లి మిశ్రమ జాబితా:-నిజామ్ సుగర్స్ 5 శాతం 18-25 నిజామ్‌సుగర్ 4 శాతం 18-25 సిర్పూర్ పేపర్ 6 శాతం 80-00 ఆంధ్రప్రదేశ్ పేపర్ 9.5 శాతం 100-00 వజీర్ సుల్తాన్ 5 7 శాతం 76-00 వన్యమ్ సిమెంట్స్ 9.9 శాతం 92-55 ఆంధ్రా ఫౌండ్రీ 9.5 శాతం 100-00 ఉషాఫ్లోర్ 10 శాతం 10-00

గవర్నమెంటు సెక్యూరిటీలుఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం 1976 88-00 4 1/2 శాతం 1974 88-00 4 1/4 శాతం (1970) 90-00 4 1/4 శాతం (1972) 91-50 4 శాతం 9967 95-00 1968 94-00 1966 92-00 1971 86-00 5 1/2 శాతం 1977 93-00 హైదరాబాదు స్టేటు రుణాలు 4 శాతం 1967 97-00 1968 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/2 శాతం 1970 92-00 4 3/4 శాతం 1975 94-00 1976 88-00 5 3/4 శాతం 1977 89-00 1978 100-00

డిబెంచర్లు:-తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు:-ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎన్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నూనెగింజల ధరలు

బొంబాయి ఆగస్టు 18

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో ఆముదాలలో కొత్తపంటమార్చి 1968 కాంట్రాక్టునేడు ప్రారంభంకావడంతో నూనెగింజలధరలు సునిశితంగా తగ్గాయి. పంటలుబాగాఉండే అవకాశం కనబడటంతో సెప్టెంబరుధరలు, కొత్తపంటల ధరలుకూడా తగ్గాయి. వేరుసెనగనూనెల రెడీధరలు కూడా బాగా తగ్గాయి. మొత్తంమీద ఆముదాలలో 10 వేల క్వింటాళ్లవ్యాపారం జరిగి ధోరణి తగ్గుదలలో సాగింది. (కొత్తపంట కాంట్రాక్టులకై మార్జిన్‌లు లేవు)

ఆముదాలు (సెప్టెంబరు) 136-50 వద్ద తగ్గుస్థాయిలో ప్రారంభమై క్రమేణా 133-15కతగ్గి చివరకు 134-50వద్దముగిసింది. మార్చి(1968) 111-00వద్ద ప్రారంభమై 105-00కి ముగిసింది.

వేరుసెనగరెడి 81-00ను డి 74-00కి వేరుసెనగనూనె రెడీధర 35-00 నుండి 33-50కి తగ్గాయి.

అవిసెలు రెడి 90-00
అవిసెనూనె రెడి 33-50

మద్రాస్ స్టాక్‌మార్కెట్

మద్రాసు, ఆగస్టు 18

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం నేడు క్రమబద్ధంలేకుండా సాగినా రాలు మిశ్రమ జాబితాలోని కంపెనీల వాటాలకే ముఖ్యంగా పరిమితమైనాయి.

మిశ్రమ జాబితాలో అల్యూమినియమ్‌ఇండస్ట్రీస్ వాటాలధర 20 పైసలు తగ్గగా అశోక్ లేల్యాండ్స్ 5 పైసలు దాల్మియా సిమెంట్స్ 7 పైసలు పెరిగాయి

(బ్యాంకుల సెలవురోజు కారణంగా సోమవారం (21 వ తేదీ) నాడు మద్రాసు స్టాక్‌మార్కెట్ మూసివేయబడుతుంది.)

ముగింపు ధరలు (ఆగస్టు 18)

బాయిలరుజాబితా: దక్కన్ సుగర్స్ 6-65 బూర్బాం కెమికల్స్ 2-07; కొచ్చిన్ మలబార్స్ 6-15; కావ్యాలీ డేరెడ్ కాఫీ 28-80. పాక్టరీల్యాబ్రికాట్స్ 3-00; పెరియకరమలై 3-80 లక్ష్మి 54-10. మదురై 15-00. నాట్ ఇండియా విస్కోజ్ 109-50, తిరువాన్కూర్ రేయాన్స్ 15-60. అలూమినియమ్ ఇండస్ట్రీస్ 19-50 అశోక్ లేల్యాండ్స్ 5-35 దాల్మియాసిమెంట్స్ 5-42 మెట్టూర్ కెమికల్స్ 7-55.

బొంబాయి స్టాక్ మార్కెట్

బొంబాయి, ఆగస్టు 18

బొంబాయి స్టాక్ మార్కెట్‌లోనేడు [illegible] కంపెనీల వాటాల ధరలు నేడు [illegible]

ఇనుపరాళ్ళ ఎగుమతి పన్ను రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి. టి. ఐ)

ఇనుపరాళ్ళ ఎగుమతి పన్ను రద్దుచేయడానికి ఆర్థికశాఖ ఆమోదించింది. ఈ పన్ను రద్దుతో ఇనుపరాళ్ళ ఎగుమతి పెరుగుతుందని ఆశించడమైనది. ఇనుపరాళ్ళ ఎగుమతి పన్ను రద్దుచేయడం ఆగస్టు 19 నుండి అమలులోకి వస్తుంది. ఇనుపరాళ్ళ ఎగుమతి పన్ను రద్దుచేయడం వల్ల ఇనుపరాళ్ళ ఎగుమతి పెరుగుతుందని ఆశించడమైనది. ఇనుపరాళ్ళ ఎగుమతి పన్ను రద్దుచేయడం ఆగస్టు 19 నుండి అమలులోకి వస్తుంది. ఇనుపరాళ్ళ ఎగుమతి పన్ను రద్దుచేయడం వల్ల ఇనుపరాళ్ళ ఎగుమతి పెరుగుతుందని ఆశించడమైనది.

కుటుంబ నియంత్రణ శిబిరానికి ఇబ్రాహీంపట్నంలో ఈనెల 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

బంగాళాదుంపతెగుళ్ళపై పరిశోధనకు అమెరికా విరాళం

సిమ్లా, ఆగస్టు 18

ఇక్కడి సెంట్రల్ పొటాటో పరిశోధనా కేంద్రం బంగాళాదుంపలకు సాధారణంగావచ్చే హెయిర్ స్పైట్ అనే తెగులును పరిశోధిస్తున్నారు. ఈ పరిశోధనకు అమెరికా ప్రభుత్వం 1.58,176 రూపాయల విరాళ మిచ్చింది.

పరిశోధకులు ఈ తెగులుకు కారణాలను పరిశీలించి ఈ తెగులుకు తట్టుకోగల బంగాళాదుంపల ఉత్పత్తికి పరిశోధనలు జరుపుతారు. ఇంకా ఇందుకు పైరసులు (సూక్ష్మక్రిములు) కారణం వల్ల ఈ తెగులు వస్తున్నదేమో పరిశీలిస్తారు. బంగాళాదుంపలను నిల్వ చేసే పరిస్థితులు ఈ తెలుగుకు దోహదం చేస్తాయేమో కూడా చూస్తారు.

కేంద్ర పొటాటో పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ పుష్కర్‌నాథ్ ఈ నాలుగేళ్ళ కార్యక్రమానికి అధ్వర్యం వహిస్తారు.

అమెరికా వ్యవసాయశాఖశాలూకు వ్యవసాయ పరిశోధనా కార్యాలయం ఈ గ్రాంటు ఇచ్చారు. శాంతికి ఆహారం (పి.ఎల్.480) కార్యక్రమం క్రింద ఇండియాకు అమెరికా సరఫరా చేస్తున్న ఆహార దినుసుల క్రయనిధులనుంచి ఈ డబ్బు ఇస్తారు.

కనీస స్థాయిలో ముగిసాయి.

స్టీల్స్‌లో శాఖా ఆర్డినరి తగ్గు స్థాయిలో 105-75 వద్ద ప్రారంభమై 106-00 వరకు పెరిగినా చివరకు మార్పులేకుండా 105-75 వద్దనే ముగిసింది. ఇండియన్ ఐరన్స్ వాటాలలో 14-92; 14-76 మధ్య బేరాలు జరిగి 14-80 వద్ద ముగిసింది.

టెక్‌స్టయిల్స్‌లో సెంచరిమిల్స్ తగ్గు స్థాయిలో 520-00వద్ద మరింతతగ్గి చివరకు 10-50 తగ్గుదలతో 515-00వద్ద ముగిసింది. స్టాండర్డ్ కూడా తగ్గు స్థాయిలో 428-00వద్ద ప్రారంభమై మరింతతగ్గి చివరకు 11-00 తగ్గుదలతో 422-00వద్ద ముగిసింది. కోహినూర్ 174-50కి, స్వదేశి 162-00కి తగ్గగా బొంబాయి డైయింగ్స్ 47-30కి పెరిగి చివరకు 47-10కతగ్గి ముగిసింది.

మిశ్రమ జాబితాలో నేషనల్ రేయాన్స్ 5-00 తగ్గి 437-00వద్ద ఇండియన్ డైస్టఫ్ 4-50తగ్గి 209-50 వద్ద ముగియగా బేలాపూర్ సుగర్ 6-00 పెరిగి 97-00వద్ద ముగిసింది. అసోసియేటెడ్ సిమెంట్స్ 128-50వద్ద, టాటా కెమికల్ 19-92వద్ద, వోల్టాస్ 202-50 వద్ద మార్పులేకుండా ముగిసాయి. టాటా ఇంజనీరింగ్ 1-00తగ్గి 201-50వద్ద, ప్రిమియర్ 11-44కి, హిందుస్తాన్ మోటార్స్ 14-20కి, గ్వాలియర్ రేయాన్స్ 24-36కతగ్గాయి.

(దలాలందళ కారణంగా రేపటిరోజున బొంబాయిలోని అన్ని ప్రధాన స్టాక్‌మార్కెట్లు మూసివుంటాయి.)

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 18-8-1967

పెండ్ రెడి	—
అవంగాలు	—
మిరియాలు	—
హాజరసము	7500-00
మిరప	87-00
కర్పూరం	27-00
భాస్వరినూనె	53-75

నూనెగింజలు రెడీ

వేరుసెనగ బద్దలు	74-00
[illegible]	76-00
కొలంబోలో రెడి	81-00
వేరుసెనగ నూనె	33-50
ఆముదపు చిన్నది	86-00
ఆముదపు పెద్దది రెడి	90-00
అవిసెనూనె రెడి	39-50
ఆముదాలు (మద్రాసు)	65-00
ఆముదాలు పెద్దవి	64-00
ఆముదం మొదటి	31-00
ఆముదం రెండవ	27-00

చక్కెర కంట్రోలు కొత్త విధానం వల్ల మిల్లు యజమానుల కేలాభం

రాజ్యసభలో అధికార, ప్రతిపక్షాలసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి. టి. ఐ)

చక్కెర కంట్రోళ్ళ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానాన్ని రాజ్యసభలో నేడు కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్షాల సభ్యులు నిశితంగా విమర్శించారు. చక్కెర ఫ్యాక్టరీల ఒత్తిడికి ప్రభుత్వం తలవొగ్గినదని వారు అన్నారు.

చక్కెరపై కంట్రోలును ప్రభుత్వం పాక్షికంగా తొలగించినందువల్ల ఫ్యాక్టరీల యజమానులు ఉత్పత్తిలో 40 శాతం మార్కెట్‌లో యథేచ్ఛగా విక్రయించే స్వేచ్ఛ పొందడంతో అపరిమితంగా లాభాలు ఆర్జించే అవకాశం ఏర్పడిందని సభ్యులు అన్నారు. అంతేకాక చక్కెర ఉత్పత్తి వారులకు ఎక్సైజ్ సుంకంలో పైతరాయితీలు కల్పించినందుకు వారు విమర్శించారు. చెరకు ధరమణుగుకు 2-75 రూపాయలుగా నిర్ణయించినందువల్ల వ్యవసాయదారులకు లభిస్తున్న ప్రోత్సాహమేమిటని వారు ప్రశ్నించారు.

ప్రభుత్వం ప్రకటించిన కొత్తవిధానం మిల్లు యజమానులకు మాత్రమే లాభదాయకమనీ, చెరకుపంట ఉత్పత్తిదారులు, చక్కెర వినియోగదారులు బాగా దెబ్బతింటారని సభ్యులు హెచ్చరిక చేశారు.

చక్కెర కంట్రోలు విషయంలో ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం అధికోత్పత్తి సాధనకు ఉద్దేశించినదని ఆహార శాఖామంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ చర్చకు సమాధానమిస్తూ అన్నారు. ఈయేడు చక్కెరఉత్పత్తి 22 లక్షల టన్నులుకాగా వచ్చేఏడు ఉత్పత్తి 17 లక్షల టన్నులుగా అంచనావేయడం జరుగుతున్నదనీ, కొత్తవిధానం మిల్లు యజమానులను వ్యవసాయదారులను అధికోత్పత్తికి ప్రోత్సహించగలదనీ ఆయన అన్నారు.

చంద్రగోళంపై గుండ్రాయి

అమెరికన్‌ఆర్బిటర్ తెలిపిన విశేషం

న్యూయార్క్, ఆగస్టు 18

ఇప్పుడిప్పుడే ప్రపంచంలో మరొక కొత్తరకం భూగర్భ శాస్త్రం వర్ధిల్లనుప్రారంభమైంది. అయితే భూగోళానికి సంబంధించినది కాదు. చంద్రగోళ గర్భ శాస్త్రం అని దీనిని అనటం మరింత సబబుగా ఉంటుందేమో. ఎందుకంటే. భూగర్భశాస్త్రం అంటే మన అర్థం భూమికి సంబంధించినదని. కనుక చంద్రగోళ గర్భశాస్త్రం (లూనార్ జియాలజీ) అనే అంటాము.

ఇటువంటిది ఇప్పుడిప్పుడే వర్ధిల్లటం మొదలయింది. చంద్రగోళ ఉపరితల, అంతస్వరూప స్వభావాలను గురించి వ్యోమనౌకలు మంచి సమాచారం పంపుతున్నాయి.

1967 ఏప్రిల్ నెలలో అమెరికన్ సర్వేయర్-3 వ్యోమనౌక చంద్రగోళం మీదకు వెళ్ళి జాగ్రత్తగా దిగి కూర్చుని చంద్రనేలను త్రవ్వి కొంచెం మన్ను పైకెత్తి చూపించింది. ఆ మన్ను ఇక్కడ మనం చూచే తడి మన్నులాగా ఉంది. లేదా సముద్రతీరం (బీచ్)లో ఉండే తడి ఇసుక ముద్దలలాగా ఉన్నది. ఆ నౌకలోని టెలివిజన్ కెమెరాలు దీనిని ఇంకా అక్కడి ఇతర దృశ్యాలను ఫొటోలుతీసి పంపినవి. కాగా దాని లోని ఇతర శాస్త్ర పరికరాలు కాముకన్నవాటిని, విన్నవాటిని గురించి భూలోకానికి సమాచార పంపినవి.

అతకు ముందే అమెరికా జాతీయ వ్యోమ, విశ్వ సంస్థకుచెందిన శాస్త్రజ్ఞులు చంద్రగోళం మీద కనుపించిన ఒక పెద్ద(సుండ్రాతి)ని గురించి పరిశీలన జరిపారు. ఆ గుండ్రాయి వ్యాసం 30 అడుగులు దాకా ఉన్నది. ఆర్బిటర్-2 అమెరికన్ ఉపగ్రహం ఈ గుండ్రాతిఉనికిని కనుగొని దానిఫోటోలుతీసి పంపించింది. చంద్రగోళం చుట్టూ దానికి చేరువగా పరిభ్రమణ చేస్తూ జరిపిన శాస్త్ర పరిశీలన నిండర్థంలో ఈ గుండ్రాతిని చూడటం జరిగింది.

అమెరికన్ అపోలో వ్యోమనౌక మనుషులను తీసుకొని చంద్రలోకానికి వెళ్ళినప్పుడు ఆ గోళంమీద దిగటానికి అనువైన ప్రదేశాలను కనుగొనటానికని ఆర్బిటరు ప్రయోగించారు. ఆర్బిటరు పంపిన ఫొటోలలో ఒక దానిలో 166 అడుగుల వెడల్పూ 2,240 అడుగుల పొడవుగల పెద్ద పగుళ్ళు చారు (క్రేటర్) ఒకటి కనుపించింది. ఇది అక్కడి ఒక పెద్ద బిలం (క్రేటర్) ఒడ్డుకైనుంచి దాని అడుగు వరకు వ్యాపించి ఉన్నది. ఆ బిలానికి కైజెస్-డి అని పేరు పెట్టారు. ఇది చంద్రగోళం మీద సీ ఆఫ్ ట్రాంక్విలిటీ (ప్రశాంత సముద్రం) అనే ప్రదేశంలో ఉన్నది.

చంద్రగోళంమీద కనుపించే రాళ్ళూ, గుండ్రాళ్లూ చాలభాగం ఎగుళ్ళా ఎప్పుడో ఉల్కా పాత ఆఘాతంవల్ల బిలాలనుండి బయటికి వచ్చిపడినవిలాగా ఉన్నాయి. ఆర్బిటర్ చూపిన గుండ్రాయి పట్టుతప్పి రొట్లనట్లు కనపడుతున్నది. దీనిమీద కనుపించే పెలుగు నీడల రీతినిబట్టి ఇది దొర్లుతుండగా గట్టిపడటం మన్నబడటం జరిగినట్టున్నది. ఇదిదొర్లి వచ్చిన దానినిబట్టి దాని బిలపు అంచుగోడ మెత్తని పదార్థంతో కూడి ఉన్నట్లు కనపడుతున్నది.

కాఫీతోటల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

మంత్రి కె. వి. నారాయణరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18

రాష్ట్రంలో ఇదివరకే కాఫీతోటలు పెంచుతున్న సన్నకారు రైతులు కాక, కొత్తగా కాఫీతోటలు పెంచడానికై విశాఖపట్నం జిల్లాలో పదివేల ఎకరాలను కౌలుకు తీసుకొంటామని రాష్ట్ర ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ కె.వి. నారాయణరెడ్డి నేడు ప్రకటించారు. కాఫీతోటలకోసం కౌలుకు యించదలచిన భూమి రోడ్డు ప్రక్కనే ఉన్నదని శ్రీ నారాయణరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

అరకు లోయలోను రాష్ట్రంలో ఇతర ప్రదేశాలలోను పండించే కాఫీని గింజలు చాలా శ్రేష్ఠమైనవనీ, ప్రపంచపు యజమానులు క్రింద భారీస్థాయిలో కాఫీ తోటలు పెంచడానికి మంచి అవకాశం ఉన్నదని అయన అన్నారు.

కాఫీ తోటలకై 1961 లో ప్రభుత్వం 39 లక్షల రూపాయిలు వ్యయం చేసినదనీ, 1966 లో సంవత్సరాంతానికి మొత్తం కర్చు కాలేదనీ, వాటిద్వారా రెండుకోట్ల రూపాయిల విదేశమారకం ఆర్జించవచ్చునని సుస్పష్టమైనదనీ శ్రీ నారాయణరెడ్డి ఇరవై శ్రీశైలాలు. విశాఖపట్నం జిల్లాలలోని కోస్తాపట్టణాలు సందర్శించారు. సముద్రంలో చేపలవేటకు అవకాశాలు విశేషంగా ఉన్నట్టు తన పర్యటనలో తెలిపినదనీ, ఏజెన్సీ మిరియాలపంటకు అనువైన ప్రదేశమని అయన చెప్పారు.

అనుసంధానభాషగా ఇంగ్లీషు కొనసాగింపు

కేంద్రానికి మద్రాసుప్రభుత్వం విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 18 (యు.ఎన్.ఐ)

భారతదేశంలో అనుసంధాన భాషగా ఇంగ్లీషే కొనసాగాలనీ ఇది సాధ్యం కావడానికి వీలుగా భాషా వివాదం ఉండాలని మద్రాసు ప్రభుత్వం భావిస్తున్నది.

స్కూళ్ళలో అభ్యసించవలసిన భాషలను గురించి కేంద్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన పత్రం పంపుతూ ఆర్య భాషా వర్గంతో దాని విడ భాషా వర్గానికి సమాన స్థాయి ఇకముందు పూర్తిగా ఉండటానికి ఇదొకటే మార్గమని మద్రాసు ప్రభుత్వ నిర్వాహకాభిప్రాయంగా తెలియజేశారు.

మనపై మూడు శతాబ్దాల కాలం అధికారం కొనసాగించిన పాలకులైన ఆంగ్లేయుల పేరిట ఇంగ్లీషును నిషేధించడం జరగదని మన దేశంలోని వివిధ ప్రాంతాలకే గాక, మన కు ఇతర దేశాలకు మధ్య కూడా ఇంగ్లీషు అనుసంధాన భాషగా ఉపయోగపడుతుందన్న సత్యాన్ని మరవరాదని మద్రాసు ప్రభుత్వం స్పష్టపరచినది.

ప్రస్తుతం అనుసంధాన భాష అనే నిర్వచనానికి సరిగ్గా సరిపోయేది ఒక్క ఇంగ్లీషు మాత్రమేనని కూడా ఈ ప్రభుత్వం పేర్కొన్నది.

కాలక్రమాన అనుసంధాన భాషగా ఇంగ్లీషు స్థానానికి హిందీ చేరుకోవడం సాధ్యం కావచ్చుగాని, ఇప్పటికే దేశంలో చాలాభాగం ప్రజలు హిందీని అర్థం చేసుకొంటున్నారు. మాట్లాడుతున్నారు అనడంసరికాదని ఈ ప్రభుత్వం పేర్కొన్నది.

అందువల్ల అనుసంధానభాష లేక అఖిల భారత భాషగా ఇంగ్లీషును కొనసాగిస్తూ, కాలక్రమంగా హిందీని అభివృద్ధిపరుస్తూ పోవాలేగాని, హిందీయేతర రాష్ట్రాలపై నిర్బంధాలు విధించి ద్రావిడ భాషా వర్గానికి నష్టదాయకస్థితిని కల్పించరాదని కూడా ఈప్రభుత్వం కోరినది.

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సూచిస్తున్న పథకం ప్రకారం హిందీభాషా ప్రాంతాలవిద్యార్థులు ఇంగ్లీషునేర్చుకోనవసరంలేదు. హిందీయేతర ప్రాంతాల విద్యార్థులుహిందీ నేర్చుకోనవసరంలేదు. ఇలాగైతే దేశంలో అనుసంధాన భాష అనేదే లేకుండాపోతుంది. తద్వారా జాతీయ సమగ్రత, సమైక్యత సాధించాలన్న లక్ష్యమే నష్టమవుతుంది. అని ప్రభుత్వం వివరించినది.

హిందీ ప్రాంతాలలోకూడా ప్రథమ భాషగా మాతృభాషనే నేర్పాలని ఐదు నుండి ఏడవతరగతులవరకు అన్నిరాష్ట్రాలలోనూ రెండవభాషగా ఇంగ్లీషును నేర్పాలనీ, తరువాత ఉన్నత విద్యాస్థాయిలో హిందీనిగాని, మరో ఇతర భారతీయ భాషనుగాని, మాతృభాషనుగాని ఐచ్ఛికవిషయంగా నేర్పాలని ఈ ప్రభుత్వం సూచించినది.

ఈ విధంగానైతే ఒక రాష్ట్రం విద్యార్థులు, ఇతర రాష్ట్రాల విద్యార్థుల కంటె అదనపు అవకాశాలు పొందడం జరగదని ఈ ప్రభుత్వం వివరించినది.

హిందీయేతర రాష్ట్రాలలో హిందీని అనుసంధాన భాషగా బలవంతం మీద నేర్పడానికి ప్రయత్నం జరిగితే, అది నిరసనకు హిందీభాషా రాష్ట్రాలు పెత్తనం చలాయించ జూస్తున్నాయన్న అనుమానానికి దారితీస్తుందని ఈ విజ్ఞాపన పత్రం పేర్కొన్నది.

తమిళనాడులో విద్యార్థులు తమిళ, రోమన్ లిపులు రెండింటిని ఇదివరకే అభ్యసిస్తున్నారని, హిందీని గాని, సంస్కృతాన్నిగాని ఐచ్ఛిక విషయంగా తీసుకొంటే తప్ప మరొక లిపి దేవనాగరిని అభ్యసించడంవారికి కష్టతరమేనని హిందీతోపాటు ఇతర భాషలను రోమన్ లిపిలో అభ్యసించే విషయాన్ని సంపూర్ణంగా పరిశీలించడం ప్రయోజన కరమని ఈ ప్రభుత్వం సూచించినది.

సంస్కృతాన్ని నిర్బంధంగా అభ్యసించవలసిన భాషగాచేసి దానిని పునరుజ్జీవి పజేయడం, పాఠశాలల్లోనే గాక కళాశాలలోకూడా ఆ భాషాబోధనకు అన్నిసౌకర్యాలు కల్పించ జేయడం సాధ్యంకాకపోవచ్చునని ఈ ప్రభుత్వం అభిప్రాయపడినది.

ఎ. ఐ. సి. సి సమావేశం భోపాల్‌లో ఏర్పాటుకు నిర్ణయం

పి. సి. సి అధ్యక్షుని ప్రకటన

భోపాల్, ఆగస్టు 18 (పిటిఐ)

భోపాల్‌లో ఎ.ఐ.సి.సి. సమావేశం వచ్చే అక్టోబర్ మాసాంతంలో జరుగుతుందని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ శంకర్‌లాల్ తివారి నేడిక్కడ ప్రకటించారు.

భోపాల్ సమావేశం విషయమై తుది నిర్ణయం జరిగిందని ఆయన అన్నారు. అక్టోబరు 21 22 తేదీలలో ఈ సమావేశం జరగాలని శాఖాపరంగా నిర్ణయించారని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఎ.ఐ.సి.సి. సమావేశం జరగడానికిదే ప్రథమం.

భోపాల్ సమావేశం నిరాడంబరంగా జరుగుతుందనీ, ప్రదర్శనవంటి లాంఛనాలేవీ ఉండవని ఆయనఅన్నారు.

మధ్యప్రదేశ్ పి.సి.సి. ఈసమావేశం ఏర్పాట్లను నిర్వహించవలసి ఉందనీ ఏదోవిధంగా నిధులు సేకరించుకోవలసి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

మిశ్రమ మంత్రివర్గం పతనానంతరం ఈసమావేశం ఖర్చులకై నిధులు సేకరించడం సమస్యాకాగలదని పి. సి. సి. వర్గాలవారు భావిస్తున్నారు.

ఆ విషయమై ఆయన శ్రీ మిశ్రాతో చర్చించారనీ, కేంద్ర నాయకులతో సంప్రదించడానికై ఆయన ఢిల్లీ వెళ్ళి వచ్చారని ఆవర్గాలవారు పేర్కొన్నారు

భోపాల్‌లో ఎ. ఐ. సి. సి సమావేశం ఏర్పాటుకు చిక్కులేమీ లేవని ఆయన అన్నారు.

వతన్ వారసత్వపుహక్కు అని వాదించే రిట్ హైకోర్టులో దాఖలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

తెలంగాణాలో వతన్ అనేది వారసత్వపు ఆస్తి హక్కు అని వాదిస్తూ శ్రీయుత నారాయణరావు పెట్టుకొన్న రిట్ పిటిషన్‌ను హైకోర్టులో నేడు న్యాయమూర్తి శ్రీ కేశవులపతి దాఖలు చేసుకొన్నారు.

1964 లో మరణించిన తన తల్లి వతన్‌కు తాను వారసుడనని, కామారెడ్డి తహసీల్ దారు వారసత్వపుహక్కును నిర్ణయించకుండా ఉత్తర్వులు జారీచేయడానికి రెవెన్యూ బోర్డు

మోటానా
కేబుల్ టెలివిజన్
ప్రకటన

స్టాకిస్టులకు ఎప్పటికప్పుడు మా మాతో పథకం ప్రకటించబడును మా నూతన సబ్స్క్రయిబర్ అవని స్పోర్ట్స్ డీలర్లు పోటీగా లాభదాయకంగా రిజిస్టర్ చేయించుకొనుటకు మాకు వ్రాయండి.

మోన్టానాస్పోర్ట్స్ (ఇండియా)
ప్రయివేట్ లిమిటెడ్

నేషనల్ ఇన్సూరెన్స్ బిల్డింగ్స్
204, డాక్టర్ డి.ఎన్. రోడ్
బాంబే-1.

సహకారము
తురాఖియా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్

21 వ సంయుక్త వారం

రహత్-ముషీరాబాద్
సెలక్టు-బొల్లారం
ఆటలు 2-30, 6-00, 9-30

రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు
సెంబిక్స్ ఎంటర్ప్రైజెస్ సమర్పించు
దేవర్ ఫిలిప్ వారి

ధనమే ప్రపంచలీల

దర్శకత్వం:
ఎమ్. ఎ. తిరుముగం
సంగీతం:
కె. వి. మహదేవన్
ఎం. జి. రామచంద్రన్, ఎస్. వి. రంగారావు, జయలలిత, జానకి, రాజశ్రీ హాస్యనటులు పాల్గొనే

దీపక్ చిత్రాలయ
హైదరాబాద్ హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-30 9-30
పూర్తి సిద్ధత త్వరలో

కూచ్ బీహార్ వద్ద ఆయుధాలు ధరించి తిరగడంపై నివేదం

భారత పాకిస్తాన్ ఆధికారులమధ్య అంగీకారం

కూచ్ బీహార్, ఆగస్టు 18 (పి.టి.ఐ)

పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బీహార్ సరిహద్దు సాయుధులు వారు తిరగడాన్ని నిషేధించడానికి గల అధికారాలను కూచ్ బీహార్ జిల్లాలోని తిన్ బీఘాలో జరుగు భారత-పాకిస్తాన్ సరిహద్దు సమావేశంలో అంగీకారం కుదిరినట్లు అక్కడ అధికారికంగా తెలిసినది.

భారత పాకిస్తాన్ దేశాల పోలీసు డిప్యూటీ కమిషనర్లు సూపరింటెండెంట్లు సమావేశమై సరిహద్దులో ఉద్రిక్తతను తగ్గించడం గురించి చర్చించారు. ఉభయ దేశాల సర్కారు సమావేశం కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కుల సవరణ బిల్లు సెలెక్టు కమిటీకి నివేదన

రాజ్యసభ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి.టి.ఐ)

రాజ్యాంగంలోని 368వ ఆర్టికల్‌ను సవరించే బిల్లును సంయుక్త సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపాలని లోక్ సభ అభిప్రాయంతో నేడు రాజ్యసభ ఏకీభవించింది. ఈ బిల్లును ప్రతిఘటించడానికి ఒక సంఘ సభ్యుడు చేసిన ప్రయత్నం విఫలమైనది.

సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు దృష్ట్యా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సంబంధించిన ఆర్టికల్‌ను సవరించడానికి ఉద్దేశించిన బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ శ్రీ వి. ఎమ్. చోర్ దియా (జ.సం) రెండు గంటల సేపు ప్రసంగించారు.

అయితే ఈ బిల్లుపై చర్చ సాయంకాలం 6-30 గంటలు నాటికి తరువాత జరగకూడదని సభ నిర్ణయించి, దీనిని సంయుక్త సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపాలని తీర్మానించినది. ఆ తరువాత రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడినది.

ఈ బిల్లును లోక్‌సభలో శ్రీ నాథ్ పాయ్ (పి.ఎస్.పి.) ప్రతిపాదించారు. ప్రభుత్వం దీనిని ఆమోదించినది. లోక్ సభ అభిప్రాయంతో ఏకీభవించే తీర్మానాన్ని రాజ్యసభలో శ్రీ బాంకా బీహారీ దాస్ (పి.ఎస్.పి.) ప్రతిపాదించారు.

ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తున్నదని అభిప్రాయపడుతూ సభలో దీనిపై చర్చ జరపడంపట్ల నిరసన తెలియజేస్తూ స్వతంత్ర సభ్యుడు శ్రీ లోక్ నాథ్ మిశ్రా వాకౌట్ చేశారు.

శ్రీ చోర్ దియా తన సుదీర్ఘ ప్రసంగాన్ని కొనసాగిస్తుండగా, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ రెండు పౌరాణిక గ్రంథాలను తనుకొని వచ్చి వీటి సహాయంతో ఉపన్యాసాన్ని కొనసాగించండని శ్రీ చోర్ దియాను కోరారు. అయితే ఈ బిల్లును ఆమోదించకుండా సభ వాయిదా పడదని మాత్రం శ్రీ చంద్రశేఖర్ ఆయనకు గౌరవ పురస్సరంగా హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు నూతన న్యాయమూర్తుల నియామకాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తి శ్రీ వి. నాయక్ శాస్త్రి వారి స్థానాన్ని న్యాయమూర్తి రామప్పగారి నియమించారు. శ్రీ చల్లా కొండయ్యను న్యాయమూర్తిగా రాష్ట్రపతి నియమించారు.

శ్రీ అల్లాడి కుప్పుస్వామిని, శ్రీ ఒంటెద్దు పల్లి చిన్నప్పరెడ్డిని రెండు సంవత్సరాలవరకు అదనపు న్యాయమూర్తులుగా రాష్ట్రపతి నియమించారు.

ఈ నలుగురు వారి పదవులు స్వీకరించిన నాటినుండి ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయి.

అదనపు న్యాయమూర్తులుగా శ్రీ అయిలా సుబ్బారావు వరదరాజులెడ్డిని శ్రీ యం. సత్యనారాయణ పరమేశ్వరరావును రాష్ట్రపతి నియమించారు. వీరు ఈ పదవులను స్వీకరించిన నాటినుండి 1968లో హైకోర్టును సెలవులకుముందు మూసివేసినవరకు అదనపు న్యాయమూర్తులుగా ఉంటారు.

బీహార్ ఎస్. ఎస్. పి. మంత్రి రాజీనామా నిర్ణయం

పాట్నా, ఆగస్టు 18 (యు.ఎన్.ఐ)

బీహార్ మంత్రివర్గంలోని ఎస్.ఎస్.పి. సభ్యుడు బిశ్వేశ్వరి ప్రసాద్ మండల్ వచ్చే నెల మొదటివారంలో మంత్రిపదవికి రాజీనామా చేస్తారు.

శ్రీ మండల్ లోకసభ సభ్యుడు రాష్ట్ర శాసనసభ ఉపయోగంలో దేని లోను ఆయనకు ప్రాతినిధ్యం లేదు. కాబట్టి ఎస్. ఎస్. పి. అంగీకరించినందువల్ల ఆయన రాజీనామా చేస్తున్నారు. మంత్రి వర్గంలో ఆయన సభ్యత్వానికి శ్రీ లోహియా తీవ్రంగా కృషి చేశారు. ఈ రాజీనామా ఏర్పడినదని. శాసన లోక్‌సభ సభ్యుడుగా ఉంటానని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో రెజిస్టేటివ్ కౌన్సిల్ ఏర్పాటు సమస్య

రాష్ట్రపతి తొలిప్రకటన ఉపసంహరణ

భోపాల్, ఆగస్టు 18 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్‌లో రెజిస్టేటివ్ కౌన్సిల్ ఏర్పాటుచేయడానికి ఇంతకు ముందు ఇచ్చిన అనుమతిని రాష్ట్రపతి ఉపసంహరించుకొన్నట్టు నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చినది.

రెజిస్టేటివ్ కౌన్సిల్ ఏర్పాటుచేయాలని గత సంవత్సరం కాంగ్రెస్ మంత్రి వర్గం చేసిన ప్రతిపాదనను రాష్ట్రపతి ఆమోదిస్తూ 1966 డిసెంబర్ 23వ తేదీన ప్రకటన జారీచేశారు. రాష్ట్రపతి ఇప్పుడు ఈ ప్రకటనను ఉపసంహరించుకొన్నారు.

'బిర్లా సంస్థలపై ఆరోపణలు' అస్పష్టమైనవి

రాజ్యసభలో జరిగిన చర్చపై కంపెనీ అధికారి వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు.ఎన్.ఐ)

బిర్లా గ్రూపుసంస్థల గురించి నిన్న రాజ్యసభలో అస్పష్టమైన ఆరోపణలు, నిజంకాని ఆరోపణలు అనేవి చేసారని బిర్లా గ్రూపు కంపెనీల చీఫ్ జనరల్ మేనేజర్ అధికారి శ్రీ డి. పి. మాండేలియా నేడిక్కడ తెలిపారు.

అయన పత్రికా ప్రతినిధుల సమావేశంలో కొన్ని అంశాలను వివరిస్తూ, బిర్లా కంపెనీలు ఇప్పుడు బిర్లా కుటుంబానికి చెందినవికావని పేర్కొన్నారు. ఆ సంస్థల నిర్వహణ అల్యూమినియం సంవృద్ధి పరంగా ఉన్న కారణంగా, చాలాదిమంది వాటాదారులు వాటిలో పెట్టుబడి పెట్టారనీ, అందువల్ల అవి బాలియ సంస్థలని ఆయన తెలిపారు.

హిందుస్తాన్ మోటార్ కంపెనీ గురించి చెబుతూ, ఆ కంపనీలో సంబంధం కొంతమంది కొంతకాలం క్రితం కొన్ని వాటాలు కొన్నారనీ, కంపెనీ వారు స్టాక్ ఎక్స్ఛేంజీలను హెచ్చరికచేసి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితంగా నలుగురిని అరెస్టుచేసారనీ ఆయన తెలిపారు.

సెంచరీమిల్స్ అధికారుల లాభాలు ఆర్జించిన దనే విషయాన్ని ప్రస్తావించి, పబ్లిక్ కార్పొరేషన్ క్రింద ఉన్న సంస్థను సమర్థవంతంగా నిర్వహించడం మంచిదా, చెడ్డదా అలియదంలేదని ఆయన అన్నారు. ఆ బిల్లుపై మొత్తం 30 కోట్లు పెట్టుబడి పెట్టాలనీ, అదాయం పన్ను మినహాయించిన తర్వాత 266 లక్షల రూపాయల నికర లాభం వచ్చినదని చెప్పారు. ఎక్సైజ్ సుంకం, అమ్మకంపన్ను కాక అదాయం పన్నుక్రింద 430 లక్షలు చెల్లించినదని ఆయన పేర్కొన్నారు.

బియ్యం దొంగ రవాణా నిరోధానికి చర్యలు

హైదరాబాద్, ఆగస్టు 18

నిడదవోలు, కొవ్వూరు నుండి బయలుదేరే రైళ్లలో పశ్చిమగోదావరి జిల్లా నుండి దొంగచాటుగా రవాణా జేయబడే బియ్యం నిల్వలను అప్పుడప్పుడు నిడదవోలులోని సంచార తనిఖీ కేంద్రం క్రింద పనిచేసే డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూఇన్ స్పెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం అధికారాలను యిచ్చింది.

మంగోలియాను రష్యా ఆక్రమించినట్లు చైనా ఆరోపణ

టోక్యో, ఆగస్టు 18 (ఎపి)

వేలాదిగా సైనికులను పంపి మంగోలియాను రష్యా ఆక్రమించినదని చైనా నేడు ఆరోపించింది.

మంగోలియా రాజధాని "కొంతమంది ఆయన అనుచరులు" మంగోలియా స్వేచ్ఛా సార్వభౌమత్వాలను రష్యా హరించాలని చైనా ఆరోపించింది

చైనా విదేశాంగశాఖలోని శాశ్వతాయుతా స్థానంలోని అధికారి మంగోలియా రాయబారినిపిలిపించి నైతిక అన్నట్టు పీకింగ్ రేడియో పేర్కొన్నది.

రాష్ట్రాల సూచనపై గవర్నర్ల నియామకానికి కేంద్రం నిరాకరణ

హర్యానా ముఖ్యమంత్రి ప్రకటన

చండీగఢ్, ఆగస్టు 18 (పి.టి.ఐ)

గవర్నర్లను నియమించడంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని తనచేసిన సూచనను కేంద్రప్రభుత్వం తోసిపుచ్చినదని హర్యానా ముఖ్యమంత్రి రావు బీరేంద్రసింగ్ నేడు చెప్పారు.

గవర్నర్లను నియమించే ముందు కేంద్రప్రభుత్వం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రతించడం మంచిదని శ్రీ సింగ్ పత్రికావేదికతో అన్నారు.

మహారాష్ట్ర, మైసూరు మంత్రులతో కె. ఎల్. రావు చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

మైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్.బి.చవాన్‌లతోను సాంకేతిక నిపుణులతోను కేంద్ర ఇరిగేషన్ శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు చర్చలుజరపారు.

కృష్ణా, గోదావరిజలాల పంపిణీ విషయమై ముఖ్యమంత్రులతో ప్రదానిగారిచేత జరిపిన చర్చలలో ఉత్పన్నమైన వివాదాంశాలను నేటి సమావేశంలో పరిశీలించారు.

కేంద్రఅధికారులతోపాటు, మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ అధికారులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

కృష్ణా, గోదావరి నదులలో లభ్యమయ్యే జలాల పరిమితి, గోదావరి జలాలను పశ్చిమానికి మళ్ళించే అవకాశాలను గురించి వారు చర్చించారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కావలసిన నీటి పరిమితి తెలుపవలసినదని మైసూరు, మహారాష్ట్రలను కోరారు. 1250 శతకోటి ఘనపు అడుగులనీరు కావాలని మైసూరు కోరినట్టు తెలుస్తున్నది.

విజో విద్రోహుల నాయకుని అరెస్టు

సిల్చార్, ఆగస్టు 18 (పి. టి. ఐ)

మిజో నేషనల్ ఫ్రంటులో 'మేజర్' హోదా కలిగిన అధికారిని చెప్పుకునే లాల్ చోంగా అనే వ్యక్తిని ఇక్కడి పోలీసుస్టేషన్‌కు ఒక ఫర్లాంగుదూరంలో ఉన్న ఇంటిలో గత రాత్రి పోలీసులు అరెస్టు చేసారు.

శ్రావణ పూర్ణిమ సందర్భంగా మహా యజ్ఞము

సికిందరాబాద్, ఆగస్టు 18

ఆదివారము ఉదయం 9-00 గంటల నుండి శ్రావణ పూర్ణిమ సందర్భమున మహాయజ్ఞము సికింద్రాబాదు మహబూబ్ కాలేజి హైస్కూలు హాలులో జరుగును. పండిత గోపుదేవుశాస్త్రి బ్రహ్మగారువుండి నిర్వహిస్తారు. ఇతర సుప్రసిద్ధపండితు లనుఆహ్వానించడమైనది.

తూత్తుకుడి వద్ద బోటు ప్రమాదంలో 12 మంది గల్లంతు

పట్టాయపురం (మద్రాసు రాష్ట్రం) ఆగస్టు 18 (పి. టి. ఐ)

తూత్తుకుడి సమీపంగా సముద్రంలో నిన్న బోటుప్రమాదంవల్ల పన్నెండు మంది మరణించినట్టు అనుమానిస్తున్నారు.

తూత్తుకుడికి సమీపంలో ఉన్న వైప్పార్ అనే దీవిలో చర్చిలో జరిగిన ఉత్సవాలకు హాజరు కావడానికి వైపు నుండి జాలరి కుటుంబాలవారు మొత్తం 65 మంది మూడుబోట్లలో పోయారు. నాట్లు తిరిగివస్తున్న సమయంలో ఒకబోటు తలక్రిందులైనది.

అందులో ఉండిన 22 మంది నీటిలో పడిపోయారు. దీనిలో ఉన్న జాలరులు ప్రమాదాన్ని గుర్తించి హుటాహుటిన బోట్లలో వెళ్ళి పది మందిని రక్షించారు.

సమాచారం అందిన వెంటనే అధికారులు ఆంధ్రప్రదేశానికిపోయి, గల్లంతైన వారి అన్వేషణకు ఏర్పాట్లు చేసారు.

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 యు. ఎన్. ఐ

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం మూడు రోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది. శ్రీ ఎస్. జి. గోరే అధ్యక్షత వహించారు.

నేటి మధ్యాహ్నం ప్రారంభమైన చర్చలలో మధ్యప్రదేశ్ ప్రతినిధుల నివేదికపై ప్రధానంగా పరిశీలన జరిగినది. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని, మంత్రివర్గంలో చేరరాదని రాష్ట్రశాఖ జూలై 29 వ తేదీన నిర్ణయించినదని ఆ శాఖ అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీయుతులు నిరంజన్ సింగ్, జమునాప్రసాద్ శాస్త్రి, లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ చంద్రప్రతాప్ తివారి నేటి సమావేశంలో తెలియచేశారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం పని చేస్తున్న తీరుపై ఆరాష్ట్రంలోని పి.ఎస్.పి. మంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ సమర్పించిన నివేదికను కూడా ఈ కార్యవర్గం పరిశీలించినది.

ఒరిస్సా, మైసూరు రాష్ట్రాలలో ప్రధానంగాను, ఇతర రాష్ట్రాలలోని 30జిల్లాలలో నూతనపార్టీ కార్యక్రమాల పట్ల కార్యకర్తలు, ప్రజలుకనబరుస్తున్న ఆసక్తి సంతృప్తికరంగా ఉన్నదని కార్యవర్గం అభిప్రాయ పడినది.

అంతర్జాతీయ పరిస్థితి సాధారణ రాజకీయ పరిస్థితి ఆర్థిక మాంద్యంపై ఈ కార్యవర్గం మూడు తీర్మానాలు ఆమోదించనున్నది. భాషా సమస్య అస్సాంలోని కొండ జిల్లాలకు స్వతంత్ర అధికార ప్రతిపత్తి, జమ్ము ప్రాంతానికి స్వతంత్ర అధికార ప్రతిపత్తి విషయాలపై కూడా ఈ కార్యవర్గం చర్చిస్తుంది.

శివసేన వంటి ప్రాంతీయ, వర్గతత్వ ధోరణులు గురించి పార్టీ విధానాలను ఈ కార్యవర్గం నిర్వహిస్తుంది.

పశ్చిమబెంగాల్ మంత్రివర్గంలో పి. ఎస్. పి. మంత్రి, బీహార్‌లోని ముగ్గురు మంత్రులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు.

నేటి సమావేశంలో శ్రీయుతులు ఎస్. ఎస్. ద్వివేది, హెచ్. పి. కామత్, ముల్కా గోవిందరెడ్డి (ఎమ్. పి) నాథ్ పాయ్ (ఎమ్. పి). మైసూరు ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. శివప్ప; శ్రీ హెమ్మడిగారువా (ఎమ్. పి), శ్రీ ప్రేమ్ భాసిస్ ప్రభృతులు పాల్గొన్నారు.

రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు
గౌరీ ప్రొడక్షన్స్
దేవుని గెలిచిన మానవుడు
సంగీతం:
రాజన్ నాగేంద్ర
హెచ్. కృష్ణమూర్తి.
కాంతారావు, రాజనాల, చలం, వాణిశ్రీ, మిక్కిలినేని, కాంతాబాయి, పద్మప్రియ
జగత్-సైదాబాద్, మైత్రీబాబు అప్సర-లాలాగూడ
రోజూ 3 ఆటలు. 2-30, 6-00, 9-30
కృష్ణ-పుష్పాంజలి
త్వరలో విడుదల: ప్రభాత్-నిజామాబాద్
పూర్ణ రిలీజ్

రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు
బ్రహ్మాండమైన కలర్ మన్ కలర్ చిత్రం!
చిత్రమి పాడెడిని వారి
నిర్మాత-దర్శకుడు బి.యస్.రంగా
సంగీతం యస్.రాజేశ్వరరావు
వసంతసేన

బసంత్ హైదరాబాద్ శ్రీదుర్గాకళామందిర్ వరంగల్
అలంకార్ సికిందరాబాద్ పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్
రోజూ 3 ఆటలు: 2-30. 6-00. 9-30

విజయవంతమైన 6వ సంయుక్తవారం!

కమల్, రీగల్ హైదరాబాద్ నటరాజ్ సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
త్వరలో
రామా వరంగల్ అశోక్ నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్ —డిపాజిట్

నేడే చూడండి! నేడే చూడండి!
కాలచక్రం
సాగర్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30
సరోజ్-మల్కాజిగిరి శ్రీనివాసమహల్-ఖమ్మంమెట్
వాణిరిలీజ్

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 56, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.L.L. Editor: Gora Sastry.

ఆకాశవాణి

ఆదివారం 20-8-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ. 740 కి.హెర్ట్జ్‌లో సైనికులు
89.42 మీ. 3356 కి.హెర్ట్జ్‌లో సైనికులు
ఉ. 6.00 నుండి 7-45 వరకు
49.02 మీ. 6120 కి.హెర్ట్జ్‌లో సైనికులు
ఉ. 8-00 నుండి 9-00 వరకు
42.02 మీ. 7140 కి.హెర్ట్జ్‌లో సైనికులు 12-30 నుండి సా. 4-00
32.50 మీ. 4800 కి.హెర్ట్జ్‌లో సైనికులు సా. 5-30 నుండి రా. 10-40 వరకు

ఉ. 6-00 పంచదేవతారతి, సుప్రభాతము, భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సుప్రభాతము, కావేరి 6-50 వాద్య గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృత పాఠము (విజయవాడ నుండి రేలే) 7-45 సుగమసంగీతం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పంచామృతం: సుమలా కైలాసనాథన్ గాత్రం 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రంగవల్లి (స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన లలితసంగీతం 2-15 బాలవినోదం 2-00 షష్ఠిపూర్తి నాటిక 6-00 ప్రసార సమాప్తి.

సా. 5-30 సాంకేతిక ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ నుండి మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, వి రామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుకథ (విజయవాడ నుండి రేలే) 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి రేలే) 7-45 నిత్యజీవితము లో హాస్యపు మాటలు 7-55 విశాఖ సంగీతం 8-15 ఈ మధ్యపుపాట 8-20 చిత్రసీమ 8-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రేలే 9-45 విజయవాడ వలె 9-50 నాటిక 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10 హైదరాబాద్ వాతావరణ సూచన: జనగణమన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కి.హెర్ట్జ్‌లో సైనికులు)
సా. 5-30 నుండి రా. 10-40 వరకు
శనివారములు మాత్రము
సా. 5-30 నుండి రా. 11-10 వరకు

విశాఖపట్నం

332.6 మీ. (930 కి.హెర్ట్జ్‌లో సైనికులు)

హైదరాబాద్-బి

283 మీ. (1060 కి.హెర్ట్జ్‌లో సైనికులు)
(ప్రసారము)
ఉ. 2-00 చిత్రవధే సే 2-10 ఉర్దూలో వార్తలు 2-30 సుగమ సంగీత 2-30 బహ్రోంకేలియే 3-00 ప్రసారసమాప్తి.
సా. 6-00 సర్వధర్మసమన్వయ కార్యక్రమం: (హిందీ) 8-30 రంజాన్ ఖాన్ సారంగి 8-40 శంకరపల్లి శివసేవ సంగీత నాటిక 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం. 10-00 జనగణమన ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ. (840 కి.హెర్ట్జ్‌లో సైనికులు)

ఉ. 6-00 పంచదేవతారతి, సుప్రభాతము, ప్రసాద నివేదనాలు 6-10 భక్తిరంజని ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృముఖావళి 6-50 బజారు ధరలు 6-55 విశాఖ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పొమ్మరిల్లు 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు-డిల్లీ) 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రేలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 హైదరాబాద్ వలె 4-00 ప్రసార సమాప్తి.

సా. 5-30 సాంకేతిక ప్రకటనలు 5-35 పరుసురామ - దండపాట 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ప్రకటనలు 6-30 సంటిసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగు పాట 7-30 సరసని వేదిని సమస్యాపూరణ 7-45 మన సంస్కృతి ప్రవచన ప్రసంగం 7-50 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 8-15 మధుపక్ హిందీలో కార్యక్రమం 8-30 సంధ్యావందనం శ్రీనివాసరావు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రేలే 9-40 సీరాము సంగీతం 10-00 వి. అక్కాజీ రావు: వీణ 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 జనగణమన. ప్రసార సమాప్తి.

రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు
11వ సంయుక్తవారం
శ్రీ ప్రొడక్షన్స్ సమర్పించు

మంచుపల్లకి కథ
పరిభాత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30